**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 207 | volume: 1, Issue:207 | మంగళవారం 24 ఫిబ్రవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## ప్రభుత్వ కార్యాలయాల్లో ఉప ముఖ్యమంత్రి ఫోటోపై చర్చ




**హైదరాబాద్:** తెలంగాణ ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటోతో పాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫోటో కూడా ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటో ఏర్పాటు అంశంపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేస్తూ, డిప్యూటీ సీఎం ఫోటో ఉండటంలో తప్పేమీ లేదని వ్యాఖ్యానించిన నేపథ్యంలో ఈ అంశం చర్చనీయాంశంగా మారింది. సుప్రీంకోర్టు వ్యాఖ్యలతో రాష్ట్రాల్లో ఉప ముఖ్యమంత్రుల అధికారిక ప్రాధాన్యతపై కొత్త చర్చ మొదలైంది. ఇదే నేపథ్యంలో తెలంగాణలోని ప్రభుత్వ కార్యాలయాల్లో భట్టి విక్రమార్క ఫోటో కూడా ఏర్పాటు చేయాలనే ఆలోచనకు వేగం వచ్చినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. క్యాబినెట్ సమావేశంలో ఈ అంశాన్ని ప్రస్తావించే అవకాశముందని సమాచారం. ప్రభుత్వ పరిపాలనలో ఉప ముఖ్యమంత్రి బాధ్యతలను దృష్టిలో ఉంచుకుని ఫోటో ఏర్పాటు చేయాలనే అభిప్రాయం కొందరు నేతలు వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయంపై తుది స్పష్టత క్యాబినెట్ చర్చల అనంతరం వెలువడే అవకాశముంది. రాష్ట్ర రాజకీయాల్లో ఈ అంశం మరోసారి చర్చకు దారి తీస్తోంది.

## రాష్ట్రపతి భవన్‌లో రాజాజీ ఉత్సవం




**న్యూఢిల్లీ:** రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన రాజాజీ ఉత్సవ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజాజీగా ప్రసిద్ధి పొందిన చక్రవర్తి రాజగోపాలాచారి జ్ఞాపకాలను స్మరించారు. ప్రభుత్వ గృహానికి వచ్చినప్పుడు రాజాజీ తన గదిలో రామకృష్ణ పరమహంస, మహాత్మా గాంధీ చిత్రాలను ఉంచారని ఆమె తెలిపారు. ఆ చర్య ద్వారా భారతదేశం అధికారికంగా డొమినియన్‌గా ఉన్నప్పటికీ భారతీయుల హృదయాల్లో స్వరాజ్యం స్థిరపడిందనే స్పష్టమైన సందేశాన్ని రాజాజీ ఇచ్చారని రాష్ట్రపతి పేర్కొన్నారు. మానసిక వలస పాలన నిర్మూలనకు రాజాజీ ఆదర్శం నిలిచిందని తెలిపారు. భారత వారసత్వంపై గర్వం కలిగి వలస పాలన అవశేషాలను తొలగించాలనే జాతీయ ఉద్యమంలో రాజాజీ ఆలోచనలు ప్రతిఫలిస్తున్నాయని అన్నారు. రాజాజీ ఉత్సవం భాగంగా రాజాజీ జీవితం, సేవలపై ప్రత్యేక ప్రదర్శనను రాష్ట్రపతి భవన్‌లో ఏర్పాటు చేశారు. ఈ ప్రదర్శన ఫిబ్రవరి 24 నుంచి మార్చి 1, 2026 వరకు కొనసాగనుంది. రాజాజీ దేశ నిర్మాణంలో పోషించిన పాత్రను ఈ సందర్భంగా విశదీకరించనున్నారు. రాజాజీ ఆలోచనలు, విలువలు నేటి తరానికి కూడా ప్రేరణగా నిలుస్తాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. దేశం తన చరిత్ర, సంస్కృతి పట్ల గర్వంతో ముందుకు సాగాలని ఆమె ఆకాంక్షించారు.

## తూర్పు సిక్కింలో హిమపాతం



**తూర్పు సిక్కిం:** తూర్పు సిక్కింలో భారీ హిమపాతం కారణంగా చిక్కుకుపోయిన 46 మంది పర్యాటకులను భారత సైన్యం సురక్షితంగా కాపాడింది. 'ఆపరేషన్ హిమ్రాహత్' పేరుతో చేపట్టిన సహాయక చర్యలు విజయవంతమయ్యాయని రక్షణ శాఖ అధికారులు వెల్లడించారు. క్లిష్ట వాతావరణ పరిస్థితుల్లో సైన్యం వేగంగా స్పందించి పర్యాటకులను రక్షించింది. నిన్న ఎత్తైన ప్రాంతాల్లో ఒక్కసారిగా సమాచారం అందుకున్న వెంటనే ఆ ప్రాంతంలోని సైనిక బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు ప్రారంభించాయి. చిక్కుకుపోయిన పర్యాటకులను సమీప సైనిక శిబిరానికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. వెచ్చని దుస్తులు, వేడి భోజనం, తాత్కాలిక నివాస సదుపాయాలు కల్పించారు. అందరి ఆరోగ్యం సక్రమంగా ఉందని నిర్ధారించుకున్న తరువాతనే వారి ప్రయాణానికి ఏర్పాట్లు చేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా ప్రమాదకర పరిస్థితుల్లో నిలిచిపోయిన 150కి పైగా వాహనాలను కూడా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో భారత సైన్యం అందించే మానవతా సహాయక చర్యలకు 'ఆపరేషన్ హిమ్రాహత్' మరో ఉదాహరణగా నిలిచిందని అధికారులు పేర్కొన్నారు.

## జాతీయ స్థాయిలో రాణించాలి సన్‌ప్రీత్ సింగ్




**వరంగల్:** రాబోయే రోజుల్లో మరింత శ్రమిస్తే జాతీయ స్థాయిలో కూడా పతకాలను సాధించగలమని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ పేర్కొన్నారు. సైబరాబాద్ కమిషనరేట్ వేదికగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో పతకాలను సాధించిన వరంగల్ కమిషనరేట్ క్రీడాకారులకు సోమవారం కమిషనరేట్ కార్యాలయంలో అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సన్‌ప్రీత్ సింగ్ ముందుగా పతకాలను గెలుచుకున్న క్రీడాకారులను వ్యక్తిగతంగా కలిసి అభినందించారు. హాకీ క్రీడాకారులు సంయుక్తంగా కమిషనర్‌కు హాకీ జెర్సీని బహూకరించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో టేబుల్ టెన్నిస్ విభాగంలో కాంస్య పతకం సాధించిన కమిషనర్‌కు ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ పతకాన్ని అందజేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిడులు ఉన్నా క్రీడల్లో ప్రతిభ చూపించి పతకాలు సాధించడం అభినందనీయమన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఎక్కువ సంఖ్యలో పతకాలు కైవసం చేసుకోవడం సంతోషకరమని తెలిపారు. ఇదే ఉత్సాహంతో ముందుకు సాగి జాతీయ స్థాయి పోటీల్లో కూడా మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. క్రీడల్లో రాణించే వారికి శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిసిపిలు దార కవిత, అంకిత్ కుమార్, శిక్షణాధికారి మనిషా నేహ్రా, అదనపు డిసిపిలు సురేష్ కుమార్, రవి, శ్రీనివాస్, ఏసిపిలు నాగయ్య, సురేంద్ర, జితేందర్ రెడ్డి, మధుసూదన్, అంతయ్య తదితరులు పాల్గొన్నారు. పోలీస్ సిబ్బంది క్రీడాస్ఫూర్తిని మరింత పెంపొందించుకోవాలని కమిషనర్ పిలుపునిచ్చారు.

## లంచం కేసులో కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యే అరెస్ట్



**బెంగళూరు:** కాంట్రాక్టర్ నుంచి రూ.5 లక్షల లంచం తీసుకుంటుండగా కర్ణాటక బీజేపీ ఎమ్మెల్యే డాక్టర్ చంద్రు లమాని లోకాయుక్త అధికారులకు పట్టుబడ్డారు. అనంతరం ఆయనను ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టులో హాజరుపరచగా, మార్చి 3 వరకు న్యాయ నిర్బంధం విధించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. లోకాయుక్త అధికారుల వివరాల ప్రకారం, గడగ్ జిల్లాలోని సంకదల్ గ్రామంలో రోడ్డు పక్కన అడ్డుగోడ నిర్మాణానికి సుమారు రూ.1 కోటి వ్యయం అంచనా వేశారు. పనులు అమలు చేసేందుకు కమిషన్‌గా రూ.11 లక్షలు ఇవ్వాలని కాంట్రాక్టర్ విజయ పూజారాను ఎమ్మెల్యే కోరినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనిపై కాంట్రాక్టర్ లోకాయుక్తలో ఫిర్యాదు చేయడంతో అధికారులు పన్నాగం రచించారు. లక్ష్మేశ్వర్ పట్టణంలోని ఎమ్మెల్యే యాజమాన్యంలోని బాలాజీ ఆసుపత్రిలో రూ.5 లక్షలు అందజేస్తుండగా ఎమ్మెల్యేను అదుపులోకి తీసుకున్నారు. ఆయనతో పాటు ఇద్దరు సహాయకులను కూడా పోలీసులు పట్టుకున్నారు. దాడి సమయంలో ఒక సహాయకుడు సమీపంలోని ప్రైవేటు పాఠశాలలో రూ.50 వేల నగదు విసిరినట్లు సమాచారం. లోకాయుక్త అధికారులు ఆ నగదును స్వాధీనం చేసుకున్నారు. ఘటన తెలిసిన వెంటనే ఎమ్మెల్యే మద్దతుదారులు, పార్టీ కార్యకర్తలు ఆసుపత్రి వద్దకు చేరుకుని నిరసనలు తెలిపారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారే అవకాశంతో పోలీసులు జాగ్రత్త చర్యలు చేపట్టారు. శనివారం రాత్రే ఎమ్మెల్యేను బెంగళూరుకు తరలించి, ముందుగా వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం కోర్టులో హాజరుపరిచారు. కోర్టు మార్చి 3 వరకు న్యాయ నిర్బంధం విధించడంతో ఆయనను పరప్పన అగ్రహారంలోని బెంగళూరు కేంద్ర కారాగారానికి తరలించారు. ఈ ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందిస్తూ బీజేపీపై విమర్శలు గుప్పించారు. ఇతరులపై అవినీతి ఆరోపణలు చేసే నాయకులే ఇప్పుడు లంచం కేసులో చిక్కుకోవడం సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. లోకాయుక్త దర్యాప్తు పూర్తిగా కొనసాగాలని, నిజాలు బయటపడాలని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా వ్యంగ్యంగా స్పందిస్తూ లోకాయుక్త ఒక స్వతంత్ర సంస్థగా పనిచేస్తుందని, దర్యాప్తులో ప్రభుత్వం జోక్యం చేసుకోదని స్పష్టం చేశారు.

## రూ.7 కోట్ల సైబర్ మోసం కేసులో ఇరుక్కున్న విద్యార్థి



**బెంగళూరు:** ఆపదలో ఆదుకున్నవాడే అసలైన స్నేహితుడని భావించిన ఓ ఇంజనీరింగ్ విద్యార్థి, తన నమ్మకంతోనే రూ.7 కోట్ల సైబర్ మోసం కేసులో ప్రధాన నిందితుడిగా నిలిచే పరిస్థితి ఎదుర్కొన్నాడు. బెంగళూరులోని ఒక ప్రముఖ కళాశాలలో చదువుతున్న ఈ విద్యార్థి, తన స్నేహితుడి అభ్యర్థనను నమ్మి బ్యాంక్ ఖాతా వివరాలు ఇవ్వడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. విద్యార్థికి 'ఆయుష్' అనే వ్యక్తితో ఏడాది కాలంగా పరిచయం ఉన్నట్లు సమాచారం. గత సంవత్సరం నవంబరులో ఆయుష్ తన బ్యాంక్ ఖాతా నిలిపివేయబడిందని, అత్యవసర లావాదేవీల కోసం ఖాతా అవసరమని చెప్పడంతో, స్నేహితుడే కదా అని నమ్మిన విద్యార్థి కర్ణాటక గ్రామీణ బ్యాంకులోని తన ఖాతా వివరాలు అందజేశాడు. నెట్ బ్యాంకింగ్ వినియోగదారు గుర్తింపు సంఖ్య, సంకేతపదం ఇవ్వడమే కాకుండా, ఖాతాకు అనుసంధానమైన సిమ్ కార్డును కూడా కొరియర్ ద్వారా పంపినట్లు వెల్లడైంది. కొన్ని నెలల తరువాత బ్యాంక్ అధికారులు సంప్రదించడంతో అసలు విషయం బయటపడింది. అతడి ఖాతా ద్వారా సుమారు రూ.7 కోట్ల అనుమానాస్పద లావాదేవీలు జరిగినట్లు గుర్తించారు. ఈ మొత్తం సైబర్ నేరాల ద్వారా దోచుకున్న డబ్బుగా భావిస్తున్నారు. షాక్‌కు గురైన విద్యార్థి వెంటనే బెంగళూరు ఉత్తర విభాగ సైబర్ నేరాల పోలీసులను ఆశ్రయించాడు. ఆయుష్‌తో పాటు మరికొందరిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీలు, లేదా ఖాతాకు అనుసంధానమైన సిమ్ కార్డులను ఎవరితోనూ పంచుకోవడం చట్టరీత్యా నేరమే కాక ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు. ఖాతా ద్వారా జరిగే లావాదేవీలకు ప్రాథమిక బాధ్యత ఖాతాదారుడిపైనే ఉంటుందని స్పష్టం చేస్తున్నారు.

## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో పెరుగుతున్న దోమల బెడద




**– తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి....**

**గజ్వేల్, ఫిబ్రవరి 23 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో గత కొన్ని రోజులుగా దోమల బెడద విపరీతంగా పెరిగిపోయింది. దీనివల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో దోమల దాడితో నిద్రలేక అవస్థలు పడుతున్నామని, పగటిపూట కూడా దోమల వల్ల కనీసం ఇంట్లో కూర్చోలేని పరిస్థితి నెలకొందని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమల వల్ల డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి ప్రమాదకరమైన వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికే పలువురు చిన్నపిల్లలు విష జ్వరాల బారిన పడుతున్నారని, డ్రైనేజీ కాల్వల్లో నీరు నిలిచిపోవడం, పిచ్చి మొక్కలు పెరగడం వల్ల దోమలు విపరీతంగా వృద్ధి చెందుతున్నాయని, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, కమిషనర్, ఆయా వార్డుల కౌన్సిలర్లు ఈ సమస్యపై తక్షణమే స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, పాలకవర్గం, అధికారులు నిర్లక్ష్యం వీడి తక్షణమే దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## గడ్కోల్ గ్రామంలో త్రాగునీటి పైప్ లైన్ ప్రారంభం



**నిజామాబాద్ జిల్లా సిరికొండ( మన వార్త) ఫిబ్రవరి 23** సిరికొండ మండలం గడ్కోల్ గ్రామంలో గ్రామపంచాయతీ నిధులతో రెండు లక్షల రూపాయలు విలువైన త్రాగునీటి పైప్ లైన్ నిర్మాణాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ సంద్ర లత శంకర్, ఉప సర్పంచ్ రొక్కం సంపత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్లు తలారి హేమంత్, అరిగెల సావిత్రి, గుద్దేటి లక్ష్మి, మేకల సంధ్య, సుమన్, వెల్మ భానుచందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, సిరికొండ రాజేశ్వర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జాలిగామ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు



**గజ్వేల్ ఫిబ్రవరి 23 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు సోమవారం అమ్మవారికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ తాళ్ల సునీత ఆంజనేయులు గౌడ్, ప్రవీణ్ గౌడ్, అశోక్ గౌడ్ మాట్లాడుతూ అందరికీ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం ఉండాలని కోరుకుంటూ, గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆలయ వార్షికోత్సవ వేడుకలకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ ఈరోజు  కాటమయ్యకు బోనం, పుట్టగమ్ముట , అమ్మవారి గంగ స్నానం వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని మంగళవారం అమ్మవారి కళ్యాణం వేడుకలు నిర్వహించడం జరుగుతుంది కళ్యాణ వేడుకల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కరుణాకటాక్షాలు పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు పంజాల వెంకట్ గౌడ్, తాళ్ల, శ్రీనివాస్ గౌడ్, తాళ్ల చంద్ర గౌడ్ తాళ్ల బాల పోసి గౌడ గురుమూర్తి గౌడ రాజా గౌడ్,హరి కిషన్ గౌడ్,భూమా గౌడ్, కిష్టాగౌడ యాదగౌడ్, బిక్షపతి గౌడసంతోష్ గౌడ రవి గౌడ నరేష్ గౌడ సింహం గౌడ్, నర్సింలు గౌడ భాస్కర్ గౌడ రమేష్ గౌడ్, నవీన్ గౌడ్ ఆంజనేయులు గౌడ తాళ్ల శ్రీనివాస్ గౌడ్ ఆనంద్ గౌడ అనిల్ గౌడ సతీష్ గౌడ్ తాళ్ల సాయి గౌడ మహిళలు చిన్నారులు ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## మాటకు కట్టుబడి ఆడపడుచు లకు అండగా సర్పంచ్ రాజు



**జహీరాబాద్, ఫిబ్రవరి 23 (మన వార్త):** సర్పంచ్ ఎన్నిల్లో ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటూ గ్రామ కుటుంబాల్లో జరిగే ఆడపడుచుల వివాహానికి ఆర్థిక సహకారం అందిస్తూ గ్రామ ప్రజల మన్ననలు పొందుతున్నారు జాడి మల్కాపూర్ సర్పంచ్ (జేసీబీ) రాజు. జహీరాబాద్ నియోజకవర్గం మొగుడం పల్లి మండల జాడీ మల్కాపూర్ గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేస్తూ, తనను సర్పంచ్ గా గెలిపిస్తే, గ్రామ ఆడపడుచు వివాహానికి 11 వేల రూపాయల ఆర్థిక సహాయం చేస్తానని రాజు మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలోని బడంపేట సత్యమ్మ భర్త రాజన్న కూతురు వివాహానికి, అలాగే బేగారి తుల్జమ్మ భర్త నర్సింలు కూతురు వివాహానికి 11,000 వేల రూపాయల చొప్పున, గ్రామ ఇద్దరు ఆడపడుచుల తల్లి తండ్రులకు 22 వేల రూపాయల నగదును అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏజాజ్ పటేల్, మాజీ ఎంపీటీసీ లు భరత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కుర్మి శ్రీనివాస్, గ్రామ పెద్దలు ఎంకోజీ, బాగన్న, గోవింద్ రెడ్డి, వార్డు సభ్యులు కుర్మి రాములు, బి పాండు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థి ఔదార్యం



**రాయపోల్ ఫిబ్రవరి 23 (మన వార్త):** తనకు ఓనమాలు నేర్పించిన పాఠశాలకు ఎంతో కొంత సహాయం చేయాలని సంకల్పంతో సిద్దిపేట జిల్లా రాయపోల్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి. ఎం.బీ.ఆర్ గ్రూప్ చైర్మన్ రాయపోల్ గ్రామానికి  చెందిన మామిడి బాల్  రెడ్డి రూ.30 వేల రూపాయలతో పాఠశాలలో కూల్ వాటర్ నార్మల్ వాటర్ ట్యాంక్ ను ఏర్పాటు చేయించి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని. ఇకముందు కూడా విద్యార్థుల ఉన్నత చదువులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని పేర్కొన్నారు. ఇటీవల పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించిన సందర్భంగా విద్యార్థులకు ఇచ్చిన మాట ప్రకారం కూల్. నార్మల్ వాటర్ ట్యాంకును అందించడం జరిగిందని గుర్తు చేశారు. ఉన్నత పాఠశాలలో మౌలిక వసతుల ఏర్పాటు కోసం తాను కృషి చేయడంతో పాటు తనకు తెలిసిన పూర్వ విద్యార్థుల సహకారం తీసుకొని పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యార్థులకు ఉన్నతమైన చదువులు చదివే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే రాయపోల్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో సహకారం అందించామని పేర్కొన్నారు. 1977 బ్యాచ్ పూర్వ విద్యార్థులందరు కలుసుకొని ఉన్నత పాఠశాలకు మరింత సేవా కార్యక్రమాలు అందిస్తామని తెలిపారు. గురువులను గౌరవించి వారు చూపిన బాటలో నడుచుకుంటూ కష్టపడి చదువుకొని ఇంత స్థాయికి వచ్చామని దీనికి ముఖ్యంగా అప్పటి గురువుల పాత్ర ఎంతో గొప్పదన్నారు. అప్పటికి ఇప్పటికీ టెక్నాలజీ పెరిగిపోయిందని నేటి విద్యార్థులు టెక్నాలజీని మంచికి వినియోగించుకొని గురువులను గౌరవించి చదువులో రాణించి రాయపోల్ ఉన్నత పాఠశాలను జిల్లాలోని కాకుండా రాష్ట్ర స్థాయిలో గుర్తింపు తేవాలని ఆకాంక్షించారు. పాఠశాలకు ప్రధాన గేటు పైన బోర్డు ఏర్పాటు చేస్తామని ఆయన ఉపాధ్యాయులకు విద్యార్థులకు హామీ ఇచ్చారు. తాము చదువుకున్న పాఠశాలకు ఏదో రకంగా సేవ చేసే భాగ్యం భగవంతుడు చూపించాడని. తనకు తోచిన విధంగా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్  1977 బ్యాచిపూర్వ విద్యార్థులు మామిడి బాల్ రెడ్డి కొత్తపల్లి నరేందర్ రెడ్డిలు విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు. ఉపాధ్యాయులు నాగరాజు. పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ పరిశ్రమ మాకొద్దంటు జె.సి. కి ఫిర్యాదు చేసిన గ్రామస్తులు



**చిన్న శంకరంపేట  ఫిబ్రవరి 23 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం కామారం గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటు చేస్తున్న పరిశ్రమ మాకు వద్దంటూ కామారం సర్పంచ్ సుజాత రమేష్ ఆధ్వర్యంలో ఉపసర్పంచ్ సుధాకర్తో పాటు పాలకవర్గ సభ్యులు గ్రామస్తులు అందరు కలిసి మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వెళ్లి జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ కు ఫిర్యాదు చేశారు, గ్రామ శివారులో ఇప్పటికే రెండు పరిశ్రమల ద్వారా నీరు కలుషితమై పశువులు కూడా తాగలేని పరిస్థితి నెలకొందని పాత టైర్ల ద్వారా నూనె మరియు పౌడర్ తయారు చేయడం తో వ్యర్థ పదార్థాలు పూర్తిగా చెరువులో కలుస్తాం కావడం జరుగుతుందని ఈ కంపెనీ మాకొద్దు అంటూ అదనపు కలెక్టర్ నగేష్ కు గ్రామస్తుల ఫిర్యాదు చేశారు, కలుషిత నీరు తీసుకెళ్లి ఆయనకు చూపించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారం గ్రామ శివారులో గతంలో రెండు కంపెనీలు ఉన్నాయని పాత టైర్ల ద్వారా నూనె, పౌడర్, తయారు చేయడం జరుగుతుందని వాటి ద్వారా వెలువడే కలుషితనీరు చెరువులలో చేరి కనీసం పశువులు కూడా తాగలేని పరిస్థితి నెలకొందని, పక్కనే తమ పొలాల వద్ద బోర్లలో సైతం కలుషిత నీళ్లు రావడం జరుగుతుందని దీంతో పంటలు కూడా దెబ్బతింటున్నాయని, వారు వాపోయారు, కంపెనీ పక్కన తమ పంట పొలాలలో వేసిన బోర్లలో నీరు సైతం కలుషితం కావడం జరిగిందని దీంతో పంటలు ఎండిపోవడం జరుగుతుందని రైతులను తీవ్రంగా నష్టపోతున్నామని వారు తెలిపారు. మళ్లీ ఇప్పుడు నూతన పరిశ్రమ ఏర్పాటుకు భూమి చదును చేయడం జరుగుతుందని అధికారులు ఆ కంపెనీ వేయకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుజాత రమేష్ ఉపసర్పంచ్ సుధాకర్ తో పాటు గ్రామస్తులు పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్పర్సన్ చందన రవీందర్ ,వైస్ చైర్పర్సన్ పద్మాబాయి నర్సింగరావు కు ఘన సన్మానం



**గజ్వేల్ ఫిబ్రవరి 23 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ గా ఇటీవల ఎన్నికైన గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్ పర్సన్ కళ్యాణ్ కార్ పద్మాబాయి నర్సింగరావు, ను సోమవారం గజ్వేల్ లో వారిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ మండల అధ్యక్షులు బండే మధు, సీనియర్ నాయకులు కొల్గూర్ స్వామి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ను ఆదర్శవంత మున్సిపల్ గా తీర్చిదిద్దాలని ప్రజలకు ఎల్లవేళల అందుబాటులో ఉంటూ ప్రజలకు అన్ని విధాల మేలు చేసే విధంగా కృషి చేస్తూ ప్రజల్లో మంచి గుర్తింపు తెచ్చుకోవాలని వారికి సూచించడం జరిగిందని అన్నారు

## ఓల్డ్ ఆల్వాల్‌లో విషాదం: ఈత నేర్చుకునేందుకు వచ్చిన డిగ్రీ విద్యార్థిని మృతి




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 23 మన వార్త :** ఓల్డ్ ఆల్వాల్ లోని రామ్ రెడ్డి ఎంక్లేవ్, వివి స్పోర్ట్స్ అకాడమీ సమీపంలోని స్విమ్మింగ్ పూల్‌లో ఆదివారం సాయంత్రం విషాదకర ఘటన చోటుచేసుకుంది. అల్వాల్ లోని లయోలా డిగ్రీ కాలేజ్ మొదటి సంవత్సరం విద్యార్థిని వైష్ణవి (18) ఈత నేర్చుకునేందుకు వెళ్లి ప్రమాదవశాత్తూ నీటిలో మునిగి మృతి చెందింది. వివరాల ప్రకారం, జగదేవ్‌పూర్‌కు చెందిన వైష్ణవి అల్వాల్‌లో హాస్టల్‌లో ఉంటూ డిగ్రీ చదువుతోంది. సాయంత్రం 5 గంటల 10 నిమిషాల సమయంలో ఈత శిక్షణ కోసం స్విమ్మింగ్ పూల్‌కు వెళ్లినట్లు సమాచారం. ఈత అభ్యాసం సమయంలో అనుకోకుండా స్పృహ తప్పి నీటిలో పడిపోవడంతో  మునిగిపోయినట్లు ప్రాథమిక సమాచారం. సహశిక్షణార్థులు గమనించి వెంటనే బయటకు తీసి సమీప ఎక్సెల్ హాస్పిటల్  ఆసుపత్రికి తరలించినప్పటికీ, వైద్యులు ఆమెను మృతిగా ప్రకటించారు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, సహ విద్యార్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. స్థానికుల ఆరోపణల ప్రకారం, స్విమ్మింగ్ పూల్ వద్ద తగిన భద్రతా ప్రమాణాలు, లైఫ్ గార్డుల పర్యవేక్షణ లేకపోవడం కారణమై ఉండవచ్చని అనుమానం వ్యక్తమవుతోంది. ఘటన అనంతరం స్విమ్మింగ్ పూల్ నిర్వాహకులు అక్కడి నుండి వెళ్లిపోయినట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పూల్ నిర్వహణలో ఉన్న నిర్లక్ష్యంపై విచారణ జరుగుతోంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు,తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## మచ్చ బొల్లారం డివిజన్లో లో రోడ్లపై డ్రైనేజీ ప్రవాహం

**–వాహనదారులకు ప్రమాదకర పరిస్థితులు కాలనీ వాసుల ఆవేదన..**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 23 మన వార్త :** ఆల్వాల్ సర్కిల్ పరిధిలోని 133 డివిజన్ మచ్చ బొల్లారం  కాశీపురం ప్రాంతంలో ప్రజలు తీవ్రమైన సమస్యను ఎదుర్కొంటున్నారు. రాక్‌ల్యాండ్ నుండి ఏం ఈ ఎస్ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారిపై




డ్రైనేజ్ నీటిని నేరుగా రోడ్డుపైనే వదులుతున్న కారణంగా వాహనదారులు, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారిపై ఎప్పుడూ మురుగు నీరు పారుతుండటంతో రోడ్డు మొత్తం చెదిరిపోయి గుంతలమయంగా మారింది. వాహనాలు జారిపడే ప్రమాదం ఉంది. స్కూల్ పిల్లలు, ఉద్యోగులు, వృద్ధులు రోజూ ఈ రహదారిని ఉపయోగించాల్సి రావడంతో ప్రమాద భయం వెంటాడుతోంది. ఎన్నోసార్లు ఫిర్యాదులు  స్పందన శూన్యం ఈ సమస్యపై స్థానికులు ఇప్పటికే సంబంధిత అధికారులకు, ముఖ్యంగా హైదరాబాద్ మెట్రోపోలీటన్  వాటర్ సప్లై అండ్ సేవరేజ్ బోర్డు (హెచ్ఎం డబ్ల్యూ ఎస్ ఎస్ బి) అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం కనిపించకపోవడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఎం ఈ ఎస్ కాలనీ ప్రధాన రహదారిపై డ్రైనేజ్ నీరు నిరంతరం ప్రవహిస్తుండటంతో దుర్వాసన, దోమల పెరుగుదల, ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డెంగ్యూ, వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల ముప్పు పెరిగే అవకాశం ఉందని వారు భయపడుతున్నారు. ప్రమాదాలకు దారితీసే పరిస్థితి రాత్రి వేళల్లో రోడ్డుపై నిల్వ నీరు ఉండటంతో గుంతలు కనిపించక ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంది. ద్విచక్ర వాహనదారులు జారి పడుతున్న సంఘటనలు ఇప్పటికే జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. ఇది కేవలం అసౌకర్యమే కాక ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారింది. అధికారుల నిర్లక్ష్యం పై ఆగ్రహం“ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదు. ప్రజల సమస్యలపై అధికారులు స్పందించకపోవడం దురదృష్టకరం” అని కాశీపురం సొసైటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారం తీసుకురావాలని వారు డిమాండ్ చేస్తున్నారు. తక్షణ చర్యలకై డిమాండ్ ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా సంబంధిత శాఖలు వెంటనే స్పందించి డ్రైనేజ్ లైన్లను సరిచేయాలి రోడ్డుపై పారుతున్న మురుగు నీటిని నిలిపివేయాలి దెబ్బతిన్న రహదారిని పునర్నిర్మించాలి కాలనీలో శానిటేషన్ పనులు చేపట్టాలి అల్వాల్ సర్కిల్ పరిధిలో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత. అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకుంటారా? లేక ప్రజలు మరింత కష్టాలు అనుభవించాల్సి వస్తుందా? అన్నది ఇప్పుడు కీలక ప్రశ్నగా మారింది.

## అల్వాల్‌లో శ్రీ చైతన్య పాఠశాలపై తల్లిదండ్రుల ఆగ్రహం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఫిబ్రవరి 23 మన వార్త :**అల్వాల్ పరిధిలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాల హెచ్ఎంటి కాలనీ లో తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు బలవంతంగా స్టడీ మెటీరియల్ విక్రయిస్తూ అధిక మొత్తంలో వసూళ్లు చేస్తున్నారనే ఆరోపణలతో విద్యాశాఖ అధికారులను ఆశ్రయించారు. ముఖ్యంగా కేవలం స్టడీ మెటీరియల్ పేరిట ఒక్కో విద్యార్థి నుంచి 17,200 వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు."తప్పనిసరి కొనుగోలు" పేరుతో ఒత్తిడి?తల్లిదండ్రుల వాదన ప్రకారం, పాఠశాల యాజమాన్యం నిర్దిష్టంగా ఒక జాబితా అందజేసి, అందులో పేర్కొన్న స్టడీ మెటీరియల్‌ను తప్పనిసరిగా పాఠశాల ద్వారానే కొనుగోలు చేయాలని సూచిస్తున్నట్లు తెలుస్తోంది. బయట మార్కెట్‌లో అదే పుస్తకాలు తక్కువ ధరకు లభ్యమయ్యే అవకాశమున్నప్పటికీ, పాఠశాల నుంచే కొనాలనే ఒత్తిడి తీసుకువస్తున్నారని ఆరోపిస్తున్నారు.పిల్లల చదువు మధ్యలో ఆగిపోతుందేమో అన్న భయంతో మేము చెప్పినట్లు చెల్లించాల్సి వస్తోంది 17,200 ఒక మధ్యతరగతి కుటుంబానికి చిన్న మొత్తం కాదు" అని పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.రసీదుల పై అనుమానాలు ఈ పరిస్థితుల్లో అదనంగా 17,200 స్టడీ మెటీరియల్ పేరిట వసూలు చేయడం కుటుంబాలపై మరింత ఒత్తిడి తెస్తోందని తల్లిదండ్రులు చెబుతున్నారు."పిల్లల భవిష్యత్తు కోసం చదివిస్తున్నాం గానీ, ఇలా ప్రతి అంశాన్ని వ్యాపారంలా మార్చేస్తే మేమెలా భరిస్తాం?" అని వారు ప్రశ్నిస్తున్నారు.పాఠశాల స్పందన ఏమిటి?ఈ ఆరోపణలపై పాఠశాల యాజమాన్యం స్పందన తెలియాల్సి ఉంది. స్టడీ మెటీరియల్ ధర నిర్ణయం ఎలా జరిగింది? మార్కెట్ ధరలతో పోలిస్తే వ్యత్యాసం ఎంత? తల్లిదండ్రులకు ప్రత్యామ్నాయం ఇచ్చారా? అనే అంశాలపై వివరణ రావాల్సి ఉంది.తక్షణ చర్యలకు డిమాండ్ తల్లిదండ్రుల సంఘాలు, స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా ఈ అంశంపై స్పందించి, విద్యాశాఖ అధికారులు తక్షణ విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలని కోరుతున్నారు. విద్యార్థుల హక్కులు, తల్లిదండ్రుల ఆర్థిక భారం దృష్టిలో ఉంచుకుని పారదర్శక విధానాలు అమలు చేయాలని వారు సూచిస్తున్నారు.ముఖ్య డిమాండ్లు:బలవంతపు స్టడీ మెటీరియల్ విక్రయాలపై తక్షణ విచారణ 17,200 వసూళ్లపై పూర్తి వివరాల వెల్లడింపు తల్లిదండ్రులకు స్వేచ్ఛగా పుస్తకాలు కొనుగోలు చేసే అవకాశం కల్పింపు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లయితే కఠిన చర్యలు అల్వాల్ పరిధిలో చోటుచేసుకున్న ఈ వివాదం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. విద్యాశాఖ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకుంటారా లేదా అన్నది చూడాల్సి ఉంది.

## డిగ్రీ పరీక్ష ఫలితాలలో చాణక్య కళాశాల విజయ దందభి..



**జమ్మికుంట, ఫిబ్రవరి 23( మన వార్త ప్రతినిధి ):**శాతవాహన విశ్వవిద్యాలయం ప్రకటించిన డిగ్రీ మొదటి సెమిస్టర్, మూడవ సెమిస్టర్, ఐదవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో చాణక్య డిగ్రీ కళాశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. ఈ ఫలితాలలో కళాశాలకు చెందిన B com CA లో ఐదవ సెమిస్టర్ లో పి .అర్చన 9.32,ఎండీ తస్లీమా నస్రీన్ 8.54, మూడవ సెమిస్టర్ లో యూ .ప్రతీక్ 9.06, B.sc MPCs మూడవ సెమిస్టర్ లో సమీరా 8.81ఈ రుచితా 8.64, వీ.రాజం ఐదవ సెమిస్టర్ లో జి. అనుషా 8.09,ద్గీజ ఐదవ సెమిస్టర్ లో టి.సాయి శ్రీ 8.27, ద్గీజ మూడవ సెమిస్టర్ లో పి .ఆస్విత 8.09,టీ. కావ్య శ్రీ 8.04, MPCS మొదటి సెమిస్టర్ లో ఎం. అక్షయ 8.12,BCOM CA మొదటి సెమిస్టర్ లో బీ.ఐశ్వర్య 8.48, సుల్తానా 8.42 , ఐ.స్పందన 8.24, కే సాయి దివ్య 8.12 లు GPA తో యూనివర్సిటీ స్థాయిలో హుజురాబాద్ డివిజన్ లో మొదటి స్థానంలో నిలిచినట్టు కళాశాల కరస్పాండెంట్ దబ్బేట విజయ రవీందర్ తెలిపారు. ఈ ఫలితాలలో ఉత్తమ GPA సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ దబ్బేట విజయ-రవీందర్, డైరెక్టర్లు ప్రభాకర్, .శ్రీనివాస్,విజేందర్ రెడ్డి,చిరంజీవి, శివకుమార్ కళాశాల ప్రిన్సిపల్ వంశీకృష్ణ, అధ్యాపక బృందం అభినందించారు.

## రోడ్డు ఇరువైపులా అక్రమ కట్టడాలను తొలగించుటకు గ్రామ సర్పంచ్ కొండా రమేష్ గౌడ్ చర్యలు



**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి:23 (మన వార్తా ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా,ఎల్లారెడ్డిపేట మండలం, రాచర్ల గొల్లపల్లిలో ప్రధాన రోడ్డు కు ఇరువైపుల ఉన్న అక్రమ కట్టడాలను తొలగింపునకు సర్పంచ్ కొండ రమేశ్ గౌడ్ అధ్వర్యంలో పాలక వర్గం చర్యలు చేపట్టింది, 15 రోజుల క్రితమే సంబధిత దుకాణాల యజమానులకు నోటీసులు జారీ చేసిన కూడా మార్పు లేకపోవడంతో పాలక వర్గ సభ్యులు రంగంలోకి దిగారు. రోడ్డుపై ఉన్న అక్రమా కట్టడాలను దగ్గరుండి తొలగించారు. మరోసారి అక్రమ కట్టడాలు పునరావృతమైతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఎల్లారెడ్డిపేట నుండి సిద్ధిపేట కు పల్లె వెలుగు బస్ నడపండి

**-ప్రజావాణిలో వినతి పత్రం అందజేసిన మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్...**



**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి:23 (మన వార్తా ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా,ఎల్లారెడ్డిపేట మండల,కేంద్రం మీదుగా బండలింగంపల్లి, కొండాపూర్, గూడెం, ముస్తాబాద్, నుండి సిద్దిపేట, వరకు సిరిసిల్ల డిపో నుండి రెండు ట్రిప్పుల పల్లెవెలుగు బస్ లను నడిపించాలని ఎల్లారెడ్డిపేట మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజ్ యాదవ్, సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగిన ప్రజావాణి లో వినతి పత్రం అందజేశారు. ఎల్లారెడ్డిపేట నుండి సిద్దిపేట కు చాలా మంది వైద్యం,విద్య,వ్యాపారం కోసం నిత్యం అనేక మంది సిద్దిపేట కు వెళ్తున్నారని, ఎల్లారెడ్డిపేట మీదుగా సిద్దిపేటకు బస్ లేక పోవడంతో ఎల్లారెడ్డిపేట నుండి సిరిసిల్ల కు వచ్చి అక్కడి నుండి సిద్దిపేట కు వెళ్లడం మండల ప్రజలకు ఇబ్బందిగా మారుతుందని ఎల్లారెడ్డిపేట మండలం తో పాటు వీర్నపల్లి మండల,ప్రజలకు సైతం సిద్దిపేట కు వెళ్ళడానికి సౌలభ్యంగా ఉంటుందని వినతి పత్రంలో పేర్కొన్నారు.దీంతో అధికారులు వెంటనే రూట్ సర్వే చేసి బస్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.సిద్దిపేట బస్ ఏర్పాటు చేయడం వల్ల ఎల్లారెడ్డిపేట, మరియు వీర్నపల్లి, మండల ప్రజలకు సిద్దిపేట వెళ్ళడానికి దూర భారం తగ్గనుంది. అని ఇలా మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్ ఇలా అన్నారు

## 8, 9 వార్డులలో ప్రజలకు త్రాగు నీరు అందించేందుకు బోర్ వెల్ పంపు సెట్ల ప్రారంభము

**ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 23 : (మన వార్త ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా,ఎల్లారెడ్డిపేట మండలం, బండలింగంపల్లి గ్రామములో, 8, 9 వార్డుల్లో ప్రజలకు త్రాగు నీరు అందించేందుకు బోర్ వెల్ పంపు సెట్టు ను గ్రామ సర్పంచ్ బాలరాజు నర్సగౌడ్ , సోమవారం ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బొడ్డు రాజు, పంచాయతీ కార్యదర్శి కృష్ణ వార్డ్ సభ్యులు శ్రీనివాస్ నాయకులు బాల్చందర్ యాదవ్ అబ్బగోని ఎల్లాగౌడ్ ఏలుసాని పాపిరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు సర్పంచ్ ఉప సర్పంచ్లకు 8, 9 వార్డుల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు వార్డు ప్రజలు



## నిజాంపేట్ మండల కేంద్రంలో ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరించిన కలెక్టర్...

**-ప్రజలకు చేరువలో ప్రజావాణి కార్యక్రమం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్....**

**నిజాంపేట ఫిబ్రవరి 23 ( మన వార్త ప్రతినిధి)** ప్రజల దూర భారాన్ని, ప్రజల సమయాన్ని తగ్గించడం కోసమే మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.సోమవారం నిజాంపేట్ మండలంలో ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. మండల కేంద్రాల్లో ప్రజావాణిని మరింత బలోపేతం చేస్తామని, ప్రజలదూర భారాన్ని, ప్రయాణ బత్యాల్ని, సమయాభావాన్ని తగ్గించడం కోసమే ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నిజాంపేట ప్రజావాణిలో ప్రజల నుండి వివిధ సమస్యలపై...దరఖాస్తుల స్వీకరించినట్లు తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని సమస్యలు పరిష్కరించి, పరిష్కారం కాని వాటిని రాతపూర్వకంగా ఫిర్యాదుదారులకు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు. భూ సమస్యలన్నీ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కోర్టు పరిధిలో, పోలీసు పరిధిలో ఉన్న వాటిని సంబంధిత శాఖలకు పంపించాలన్నారు.వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్లైన్ చేసి, వారం రోజుల్లో పరిష్కరిస్తామని తెలిపారు.ప్రజలు జిల్లా కార్యాలయాల చుట్టూ తీరవలసిన అవసరం లేకుండా మండల స్థాయిలోనే వారి సమస్యలకు పరిష్కారం దొరికేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. నేటి నిజాంపేట్ ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్య అధికంగా ఉన్నందువల్ల వాటిని పరిష్కరిస్తామని పరిష్కరించని వాటిని రాతపూర్వక సమాధానం అందిస్తారని పేర్కొన్నారు. ప్రతి సోమవారం మండల స్థాయిలో ఉన్న అధికారులందరూ అది తూచా తప్పకుండా ప్రజావాణి కార్యక్రమంలో హాజర అవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాహాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో రాజా రెడ్డి మండల స్థాయి అధికారులు, రెవిన్యూ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.



## మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లకు ఘన సన్మానం



**పెబ్బేరు.ఫిబ్రవరి 23 (మన వార్త ప్రతినిధి)**పెబ్బేరు మున్సిపల్ పరిధిలో గల ఏడవ వార్డులోనీ శ్రీ నిత్య నిర్మలచల రాజయోగ ఆశ్రమంలో ఆశ్రమ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం పెబ్బేరు మున్సిపల్ నూతన చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి,కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిలర్లును పెబ్బేరు ఆశ్రమ కమిటీ అధ్యక్షులు మోతే రాముడు వారి సహోదరులు, భక్త బృందం శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పెబ్బేరు పట్టణంలో 1992 నుండి పెబ్బేరు నిత్యనిర్మలచల రాజయోగ ఆశ్రమం నడపబడుతున్నది. ఇట్టి కార్యక్రమానికి వేలాదిగా భక్తులు వస్తున్నారన్నారు.కమిటీ ఆధ్వర్యంలో అన్నదానాలు, భజనలు.ఆధ్యాత్మిక సేవలు అభినందించదగ్గవని. వారి సేవలను ప్రశంసించారు.ఎన్నో అభివృద్ధి కార్యక్రమాల్లో వారితోపాటు హిందూ ఆధ్యాత్మిక, ధార్మిక సేవలో సభ్యునిగా ఉంటూ తాను కూడా పాల్గొన్నట్లుగా, ఇకముందు కూడ సానుకూలంగా మా వంతు సహకారం ఎల్లప్పుడూ అందుతుందని చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు మోతే రాముడు ఆశ్రమంలో నెలకొన్న పలు సమస్యలను చైర్మన్ దృష్టికి తీసుకురాగా మునిసిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, నూతన కౌన్సిలర్లు సానుకూలంగా స్పందించారు. తమ వంతు పూర్తి సహకారం ఎల్లప్పుడు ఆశ్రమానికి అందుతుందని ఆశ్రమ కమిటీ అధ్యక్షులు మోతే రాముడకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోతే వారి కుటుంబ సభ్యులు, ఆశ్రమ భక్త బృందం,పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్లో అక్రమ నిర్మాణాల రాజకీయ దుమారం

**-పర్మిషన్ ఒకటి, నిర్మాణం మరొకటి?**

**-పార్కింగ్ స్థలంలో కమర్షియల్ షట్టర్లు!**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఫిబ్రవరి 23 మన వార్త :** అల్వాల్ ప్రాంతంలో మరోసారి అక్రమ నిర్మాణాల అంశం రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) పరిధిలోని అల్వాల్ సర్కిల్‌లో, మచ్చ బొల్లారం యాదవ సంఘం ఎదురుగా జరుగుతున్న ఒక భవన నిర్మాణం ఇప్పుడు వివాదానికి కేంద్రబిందువైంది.బిల్డ్ నౌ అనుమతి కానీ గ్రౌండ్‌లో వాస్తవం వేరేనా,జిహెచ్ఎంసి జారీ చేసిన ప్రొవిజినల్ సర్టిఫికెట్ ఆఫ్ రిజిస్ట్రేషన్ ప్రకారం, ఈ భవనానికి "స్టిల్ట్ ఫ్లోర్ ఫర్ పార్కింగ్ + రెండు అంతస్తుల ఇండివిజువల్ రెసిడెన్షియల్ బిల్డింగ్"కు మాత్రమే అనుమతి ఇచ్చినట్లు తెలుస్తోంది. అయితే, స్థానికుల ఆరోపణల ప్రకారం స్టిల్ట్ ఫ్లోర్‌లో పార్కింగ్‌కు కేటాయించాల్సిన స్థలంలో కమర్షియల్ షట్టర్లు ఏర్పాటు చేయడం నిబంధనలకు విరుద్ధమని అంటున్నారు.పార్కింగ్ స్థలాన్ని కమర్షియల్‌గా మార్చడం వల్ల భవిష్యత్తులో వాహనాల నిల్వ సమస్య తీవ్రంగా మారే అవకాశం ఉందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.కాంగ్రెస్ నాయకుడి అండ ఉందా,ఈ అక్రమ నిర్మాణంపై ప్రశ్నించగా, మాకు కాంగ్రెస్ నాయకుడి అండ ఉంది అని భవన యజమాని చెప్పినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో అధికారులు కూడా చర్యలు తీసుకోవడంలో వెనకడుగు వేస్తున్నారా, అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.రాజకీయ నాయకుల పేర్లు చెప్పగానే నిబంధనలు మారిపోతాయా,అనే ప్రశ్న ఇప్పుడు అల్వాల్ ప్రాంతంలో మారుమోగుతోంది.రోడ్ సెట్‌బ్యాక్ పూర్తిగా మాయం ముఖ్యంగా ప్రధాన రోడ్డుకు తప్పనిసరిగా ఉండవలసిన సెట్‌బ్యాక్‌ను పూర్తిగా ఉల్లంఘించి నిర్మాణం చేపట్టినట్లు సమాచారం. ఇది రోడ్డు వెడల్పును తగ్గించి, భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలు మరియు ప్రమాదాలకు దారితీసే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.సెట్‌బ్యాక్ నిబంధనలు సామాన్యులకేనా లేక అందరికీ సమానమా? అన్న సందేహం ప్రజల్లో పెరుగుతోంది.రెసిడెన్షియల్ పర్మిషన్ కమర్షియల్ వినియోగం జిహెచ్ఎంసి పత్రాల ప్రకారం ఇది పూర్తిగా ఇండివిజువల్ రెసిడెన్షియల్ బిల్డింగ్. అయితే గ్రౌండ్ లెవెల్‌లో కమర్షియల్ కార్యకలాపాలకు అనుకూలంగా మార్పులు చేయడం స్పష్టమైన ఉల్లంఘనగా కనిపిస్తోందని కాలనీ వాసులు అంటున్నారు.టౌన్ ప్లానింగ్ & ఎన్‌ఫోర్స్మెంట్ విభాగం నిద్రలోనా,టౌన్ ప్లానింగ్, ఎన్‌ఫోర్స్మెంట్ విభాగాలు ఇలాంటి స్పష్టమైన ఉల్లంఘనలపై ఇప్పటివరకు కఠిన చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.అధికారులు వెంటనే అక్రమంగా ఏర్పాటు చేసిన కమర్షియల్ షట్టర్లను తొలగించాలి స్టిల్ట్ ఫ్లోర్ పార్కింగ్ స్థలాన్ని పునరుద్ధరించాలి రోడ్ సెట్‌బ్యాక్ ఉల్లంఘనపై చర్యలు తీసుకోవాలి రాజకీయ అండదండలు ఇచ్చిన వారిపైనా విచారణ జరపాలి అని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.నిబంధనలు సామాన్యులకేనా,ఇలాంటి అక్రమ నిర్మాణాలపై ఇప్పటికైనా చెక్కు పెట్టకపోతే, అల్వాల్ పరిధిలో నిబంధనలు కేవలం సాధారణ ప్రజలకే వర్తిస్తాయా? అధికార పార్టీ లేదా రాజకీయ అండ ఉన్నవారికి వర్తించవా? అన్న అనుమానాలు మరింత బలపడుతున్నాయి. అధికారులు త్వరగా స్పందించి, న్యాయం చేస్తారా? లేక ఈ నిర్మాణం కూడా రాజకీయ ప్రభావంతోనే ముందుకు సాగుతుందా? అన్నది వేచి చూడాలి.



## ఎల్లారెడ్డి పేట పాత బస్టాండ్ లోని పాన్ షాపులో చోరి



**ఎల్లారెడ్డి పేట పిబ్రవరి 23 : (మన వార్తా ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా,ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని పాత బస్టాండులోని పాన్ షాపులో గుర్తుతెలియని దొంగలు ఆదివారం రాత్రి చొరబడి సుమారు 6 వేల రూపాయల నగదును ఎత్తి కెళ్ళి నట్టు పాన్ షాప్ యజమాని రాంచందర్ నాయక్, పోలీసులకు ఫిర్యాదు చేశారు, ఎల్లారెడ్డి పేట పోలీస్ స్టేషన్ కు కూత వేటులో ఉన్న ఈ పాన్ షాపులో చోరి జరగటం విశేషం,

## వార్డు సభ్యులకు పంచాయతీరాజ్ చట్టంపై శిక్షణ ప్రారంభం



**శంకరపట్నం:ఫిబ్రవరి23(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండలంలో ఇటీవల ఎన్నికైన వార్డు సభ్యులకు తాడికల్ రైతు వేదికలో పంచాయతీరాజ్ చట్టం 2018 పై సోమవారం నుండి ఈనెల 27వ తేదీ వరకు ఐదు రోజులపాటు శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది.ఎంపీవో ప్రభాకర్ అధ్యక్షన జనరల్ ఓరియంటేషన్ శిక్షణ ప్రారంభించారు.గ్రామీణాభివృద్ధి,పారదర్శక పాలన,పంచాయతీరాజ్ వ్యవస్థలో వార్డు సభ్యుల పాత్ర పై అవగాహన కల్పించారు.గ్రామాల అభివృద్ధి కోసం ప్రణాళికల రూపొందించడం నిధుల వినియోగం,ప్రజా సమస్యల పరిష్కారం,పారిశుధ్య చర్యలు,సంక్షేమ పథకాల అమలు అంశాలపై సభ్యులకు వివరించారు.మొదటి విడతలో మెట్‌పల్లి,లింగాపూర్,కొత్తగట్టు,గొల్లపల్లి,కేశవపట్నం,వంకాయగూడెం,తాడికల్,ఎరడపల్లి,చింతగుట్ట,ఇప్పలపల్లి,అంబాలాపూర్,కరీంపేట, గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు,ఉప సర్పంచ్ లు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఇదేనా ప్రజా పాలన ప్రభుత్వం...



**మధిర ఫిబ్రవరి23(మనవార్త ):**రాష్ట్రంలో అధికారంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో చర్చించి అధిక నిధులు కేటాయించి అమలు చేయాలని డిమాండ్ల పరిష్కారం కోసం ఫిబ్రవరి 24న జరిగే రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది ఆశాలు బయలుదేరి హైదరాబాద్ లోని కోఠీ కమిషనర్ కార్యాలయ ముట్టడికి వెళ్తుంటే ప్రభుత్వం తీవ్ర నిర్బంధకాండను ప్రయోగించి ముందస్తుగానే ఆశాలను అరెస్టు చేయడశీ ఇదేనా ప్రజా పాలన ప్రభుత్వ మని సిఐటియు జిల్లా నాయకులు మద్దాల ప్రభాకరరావు ప్రశ్నించారు. ఈ సందర్భంగా ప్రభాకరరావు మాట్లాడుతూ ఎక్కడికి అక్కడ ఇంటి వద్ద,ఆటోలు,బస్సులు ఆపి బూతద్దం లో పెట్టి తనిఖీ చేసి ఆశ కార్యకర్తలను దొంగలను పట్టుకున్నట్టు పట్టుకొని మహిళలు అనేది కూడా చూడకుండా అరెస్టులు చేయడం పోలీస్ స్టేషన్ లలో ఖైదీలను నిర్బంధించినట్లు నిర్బంధించటం ఇది ఎంతవరకు సమంజసం అని ఆవేదన వెళ్ళబుచ్చారు.పోలీస్ నిర్బంధాలను చేధించి వేల మంది ఆశాలు హైద్రాబాద్ కోఠీ డైరెక్టర్ ఆఫీస్ ప్రధాన గేట్ వద్ద బైఠాయించార ని వందలాది మంది పోలీసులు అడ్డుకొని అక్రమ అరెస్టులు చేశారన్నారు.మహిళలని కూడా చూడకుండా మగ పోలీసులు ఆశాలను కొట్టి, గాయపరచి బలవంతంగా వ్యానుల లో కుక్కారని ఆగ్రహాన్ని వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా అనేక మంది ఆశా వర్కర్ లు స్పృహ కోల్పోయి పడిపోయారని అయినా పోలీసులు కనికరించలేదని విమర్శించారు. అనేకమంది కాళ్ళు, చేతులకు గాయాలయ్యాయని ఆందోళన చెందారు. తమ హక్కుల కోసం పోరాటం చేసే స్వేచ్ఛ కాంగ్రెస్ ప్రభుత్వం లో లేదా అని ప్రశ్నించారు. అమానుషంగా,కర్కశంగా ప్రవర్తించి సుదూర ప్రాంతాల నుంచి హైద్రాబాద్ వెళ్లిన వారిని రాత్రి వరకు పోలీస్ స్టేషన్ నుంచి బయటికి పంపకుండా నిర్బంధిస్తున్నారు. మహిళలు రాత్రిపూట వారి గమ్యానికి ఎట్లా చేరుకోవాలో ఈ ప్రభుత్వం చెప్పాలని మండిపడ్డారు అరెస్టు అయినా వారిని బేషరతుగా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆశాల పోరాటంపై రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధకాండకు,అక్రమ అరెస్టులకు నిరసనగా ఎర్రుపాలెం మండల కేంద్రశీలో మంగళవారం నిరసన కార్యక్రమశీ ఉంటుందని అన్ని ఉద్యోగ సంఘాలు పాల్గొని ఆశా కార్యకర్తలకు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు.

## అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో హైదరాబాదులో నిరసన తెలుపుతారని ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్ట్




**ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి 23 : (మన వార్త ప్రతినిధి)**అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో హైదరాబాదులో నిరసన తెలుపుతారనే అనుమానంతో పోలీసులు ముందస్తుగా సోమవారం ఆశావర్కర్లను అదుపులోకి తీసుకున్నారు,అనంతరం పోలీసులు ఆశా కార్యకర్తలు గీతా, శోభ, సునంద, అనిత, దేవలక్ష్మి స్వప్న , లతా,స్రవంతి, రజిత, కవిత, జ్యోతి, జోష్ణ,లావణ్య, లను పోలీసులు వ్యక్తిగత పూచీ కత్తుపై విడుదల చేశారు,

## రెండు నెలల చిన్నారి మృతి ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-అగ్రకుల అహంకారానికి బలి అయినా చిన్నారి కుటుంబానికి న్యాయం జరగాలి...**

**-ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ అడ్డూరి అనిల్ మాదిగ...**



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 23 మనవార్త ప్రతినిధి** కుమ్మెర మల్లన్న జాతర సందర్భంగా అగ్రకుల అహంకారంతో జరిగిన దుర్ఘటనలో రెండు నెలల చిన్నారి మృతి చెందడం దారుణమని ఎమ్మార్పీఎస్ మండల కోఆర్డినేటర్ అడ్డూరి అనిల్ మాదిగ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేవుని దర్శనానికి వెళ్లిన కుటుంబంపై జరిగిన దాడి అమానుషమని ఆయన ఖండించారు.ధార్మిక స్థలాల్లో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు ఉన్నాయని ఎవరికైనా కులం వర్గం పేరుతో అడ్డంకులు సృష్టించడం రాజ్యాంగ విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనలో పాల్పడిన అగ్రకుల రెడ్డి వారిని వెంటనే అరెస్ట్ చేసి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చిన్నారి మృతి రాష్ట్రవ్యాప్తంగా కలచివేసే అంశమని బాధిత కుటుంబానికి తక్షణ న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం కల్పించాలని సూచించారు.నిందితులపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పద్ధతిలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## రజకారుల రాజ్యమా రౌడీ రాజ్యమా!



**ఎల్కతూర్తి ఫిబ్రవరి 23 మనవార్త ప్రతినిధి** కుమ్మెర మల్లన్న జాతర సందర్భంగా చోటుచేసుకున్న పసి పాప మరణ ఘటనపై ఎల్కతుర్తి మండల బీజేపీ అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనకు బాధ్యులైన నిర్వాహకులు మరియు సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ జాతరలో జరిగిన సంఘటన దురదృష్టకరమని పేర్కొన్నారు. తక్కువ జాతికి చెందిన కుటుంబంపై దాడి చేసి రెండు నెలల పసిపాప మరణానికి కారణమైన వ్యక్తులపై తక్షణమే కేసులు నమోదు చేసి చట్టపరమైన కఠిన శిక్షలు విధించాలని ఆయన అన్నారు. బాధ్యత గల పదవిలో ఉన్నవారు ఇలాంటి కులాహంకార ప్రవర్తన ప్రదర్శించడం తీవ్రమైన విషయం అని పేర్కొన్నారు.రాష్ట్రంలో శాంతి భద్రతలు దెబ్బతింటున్నాయని కుల వివక్ష పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత ప్రజాప్రతినిధిని పదవి నుండి తొలగించి పూర్తిస్థాయి విచారణ జరిపి న్యాయం చేయాలని పోలీసు అధికారులను కోరారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని సమాజంలో కుల వివక్ష లేకుండా అందరూ కలిసిమెలసి జీవించాలని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రిన్స్ వాటర్ ప్యూరిఫైయర్..

### సేల్స్ అండ్ సర్వీసింగ్ సెంటర్ ప్రారంభోత్సవం



**మధిర, ఫిబ్రవరి23(మనవార్త ):**మధిర మున్సిపాలిటీ పరిధిలోని విజయవాడ రోడ్డు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ దగ్గరలో "ప్రిన్స్ వాటర్ ప్యూరిఫైయర్ సేల్స్ అండ్ సర్వీసింగ్" సెంటర్ ను నూతనంగా ఈరోజు ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మధిర మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కోన ధని కుమార్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా ,మధిరఏఎంసీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాటర్ ప్యూరిఫైయర్ కోసం ఖమ్మం విజయవాడ వెళ్లే అవసరం లేకుండా మధిర పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులో వాటర్ ప్యూరిఫైయర్ ద్వారా మెరుగైన సేవలు అందించేందుకు నూతనంగా షాపును ప్రారంభించడం ఎంతో సంతోషించదగ్గ విషయమని మెరుగైన సేవలను ప్రోపరేటర్ చిరంజీవి అందిస్తారని కోరారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలను తెలియజేశారు.

## పసిపాప ప్రాణాలు తీసిన నిందితులను ఉరితీయాలి..

**-రజక సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో,దిష్టి బొమ్మ దగ్ధం...**

**శంకరపట్నం:ఫిబ్రవరి23(మనవార్త ప్రతినిధి)** నాగూర్ కర్నూల్ జిల్లా కొమ్మెర గ్రామంలో రజక కులస్తులను దేవాలయంలోకి ప్రవేశించకుండా అడ్డుకొని పసిపాప ప్రాణాలు తీసిన దోషలను బహిరంగంగా ఉరితీయాలని శంకరపట్నం మండలం రజక సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి,దిష్టి బొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా రజక సంఘం మండల అధ్యక్షుడు తాడిచెర్ల తిరుపతి మాట్లాడుతూ,, సంఘటన జరిగి ఐదు రోజులైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని,ఈ దారుణానికి పాల్పడిన సర్పంచ్ మరియు అగ్రవర్ణాల దోషులపై ఎలాంటి కేసులు నమోదు చేయకపోవడం పలు అనుమానాలకు తావునిస్తుందని మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే 24 గంటలలోపు దోషులను శిక్షించాలని లేనిపక్షంలో అన్ని పార్టీలు,ప్రజా,కుల సంఘాలను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.కాగా ఇట్టి రాస్తారోకో లో హుజురాబాద్ మార్కెట్ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి,బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్,బీఆరెస్ మండల అధ్యక్షుడు గంట మహిపాల్,బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్యల తో పాటు పలు పార్టీల నాయకులు,బీసీ సంఘాల నాయకులు,కుల సంఘాల నాయకులు మద్దతుగా పాల్గొన్నారు.ప్రధాన రహదారిపై రాస్తారోకో చేయడంతో భారీగా వాహనాలు రోడ్డుపైనే నిలిచిపోయాయి.సమాచారం అందుకున్న పోలీసులు నిరసనకారులను రోడ్డు పక్కకు తప్పించి ట్రాఫిక్ క్లియర్ చేశారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు నాంపల్లి శంకరయ్య, కల్లెపెల్లి క్రాంతి కుమార్,రాసమల్ల శ్రీనివాస్,కిరణ్,దండు రాజేష్,ఆదిత్య,కిషన్,సాయిలు,ఎల్లయ్య,మహెష్,సమ్మయ్య, కనుకయ్య,శ్రీనివాస్,కుమార్ లతో పాటు నాయకులు దొంగల రాములు,మోరె శ్రీనివాస్,బొంగోని అభిలాష్,సారయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు.



## హై వోల్టేజ్ తో ఆటో డ్రైవర్ ఇల్లు దగ్ధం -అండగా నిలిచిన ఉపసర్పంచ్ జజ్జరి దేవేందర్



**ఎల్లారెడ్డి పేట ఫిబ్రవరి23: (మన వార్తా ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డి పేట మండలం, తిమ్మాపూర్ గ్రామంలో, సుమారు మూడు గంటల ప్రాంతంలో హై వోల్టేజ్ తో బెస్త మల్లేశం (40) ఇంటిలో టీవీ మరియు విద్యుత్ వైర్లు దగ్ధమై ఇంట్లో సామాగ్రి కాలి బూడిదైనాయి, ఫైర్ ఇంజన్ కు ఫోన్ చేయగా సంఘటన స్థలానికి ఫైర్ ఇంజన్ చేరుకొని తమ కర్తవ్యాన్ని నిర్వర్తించారు,మల్లేశం గత పది సంవత్సరాలుగా ఆటో డ్రైవర్ గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు, భార్య మంజుల ఏడు నెలల క్రితం అనారోగ్యంతో మరణించింది, వీరికి ఇద్దరు ఆడపిల్లలు 1) పుష్పలత (21)2) శ్రేష్ఠన్విక (7) ఉన్నారు, వీరికి వ్యవసాయ భూమి కానీ ఎలాంటి ఆస్తిపాస్తులు లేవు,రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి,విషయం తెలుసుకున్న ఉపసర్పంచ్ జజ్జరి దేవేందర్ వెంటనే బాధితుల ఇంటికి వెళ్లి పరామర్శించి వారి కుటుంబానికి 25 కిలోల బియ్యం మూడు వేల రూపాయలు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు,ఉప సర్పంచ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన మల్లేశం కుటుంబానికి మానవతవాదులు స్పందించి తమకు తోచినంత సహాయం చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం కూడా వీరి కుటుంబాన్ని ఆదుకోవాలని తెలుపుతూ గ్రామంలో సుమారు 20 మీటర్లు కూడా కాలిపోయాయని సెస్ అధికారులు కూడా స్పందించాలని తెలిపారు, వీరి వెంట గ్రామస్తులు ఉన్నారు

## నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



**జహీరాబాద్, ఫిబ్రవరి 23 (మన వార్త):** తేదీ 24 ఫిబ్రవరి 2026 న జహీరాబాద్ పురపాలక సంఘం కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించనున్నట్లు జహీరాబాద్ పురపాలక సంఘం చైర్మన్ మొహమ్మద్ యూనుస్ మీడియాకు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో తెలిపారు. స్థానిక పురపాలక సంఘం కౌన్సిల్ హాల్ లో మంగళవారం ఉదయం 11 గంటలకు జరిగే కౌన్సిల్ సమావేశమునకు వైస్ చైర్మన్, వార్డు సభ్యులు, ఎక్స్ అఫిషియో సభ్యులు సకాలంలో హాజరు కావాలని చైర్మన్ కోరారు.

## పుట్టినరోజు సందర్భంగా నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత




**-కుమారుడి పుట్టినరోజున ఆర్థిక సహాయం...**

**రాయపోల్ ఫిబ్రవరి 23 (మన వార్త):**సాధారణంగా పుట్టిన రోజు అంటేనే కేక్ కట్ చేసి, ఆర్భాట వేడుకలు గుర్తుకు వస్తాయి. అయితే రాయపోల్ మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు పోతరాజు మాధవి □ పర్శరాములు దంపతులు తమ కుమారుడు శ్రీఅన్విత్ పుట్టిన రోజును మానవీయ కోణంలో జరుపుకొని అందరికీ ఆదర్శంగా నిలిచారు.మండలంలోని కృష్ణసాగర్ గ్రామానికి చెందిన కొప్పుల కనకయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయిన ఆ ఇంటి ఆవేదనను తెలుసుకున్న పోతరాజు మాధవి పర్శరాములు దంపతులు సోమవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. చిన్నారి శ్రీఅన్విత్ పుట్టిన రోజు సందర్భంగా మృతుడు భార్య స్వరూపకు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగిందని ఆర్టీసీ డ్రైవర్ బైండ్ల సత్తయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేడుకల కంటే సేవ గొప్పదని చాటి చెప్పిన ఈ చర్య ప్రశంసనీయం అన్నారు. సమాజంలో ఇలాంటి మానవీయ కార్యక్రమాలు మరింత పెరగాలని ఆకాంక్షించారు.కుటుంబ సభ్యులు ఉపాధ్యాయ దంపతులకు కృతజ్ఞతలు తెలుపుతూ, తమ కష్టకాలంలో అండగా నిలిచినందుకు ధన్యవాదాలు తెలిపారు. గ్రామస్తులు కూడా ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో రాయపోల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు, జర్నలిస్టులు పోతరాజు కనకస్వామి, కొంగరి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ రామచంద్రం, సంధ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రజకారుల రాజ్యమా రౌడీ రాజ్యమా

**-కుమ్మెర మల్లన్న జాతర ఘటనపై బిసి ఎస్సీ ల ఆందోళన...**

**కొడిమ్యాల :ఫిబ్రవరి 23 మనవార్త ప్రతినిధి**కుమ్మెర మల్లన్న జాతర సందర్భంగా చోటుచేసుకున్న పసి పాప మరణ ఘటనపై కొడిమ్యాల మండల మండల బిసి, ఎస్సి, మైనార్టీ లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ



ఘటనకు బాధ్యులైన నిర్వాహకులు మరియు సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు తక్కువ జాతికి చెందిన కుటుంబంపై దాడి చేసి రెండు నెలల పసిపాప మరణానికి కారణమైన వ్యక్తులపై తక్షణమే కేసులు నమోదు చేసి చట్టపరమైన కఠిన శిక్షలు విధించాలని ఆయన అన్నారు. బాధ్యత గల పదవిలో ఉన్నవారు ఇలాంటి కులాహంకార ప్రవర్తన ప్రదర్శించడం తీవ్రమైన విషయం అని పేర్కొన్నారు.రాష్ట్రంలో శాంతి భద్రతలు దెబ్బతింటున్నాయని కుల వివక్ష పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత ప్రజాప్రతినిధిని పదవి నుండి తొలగించి పూర్తిస్థాయి విచారణ జరిపి న్యాయం చేయాలని పోలీసు అధికారులను కోరారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని సమాజంలో కుల వివక్ష లేకుండా అందరూ కలిసిమెలసి జీవించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు

# అగ్రకుల రెడ్డి నాయకులను కఠినంగా శిక్షించాలి..



**- బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘాలు సిపికి వినతి...**

**కరీంనగర్,ఫిబ్రవరి 23( మన వార్త ప్రతినిధి):**అగ్రకుల రెడ్డి నాయకులను కఠినంగా శిక్షించాలని బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘాలు సిపికి వినతి పత్రాన్ని అందజేశారు.నాగర్ కర్నూల్ లోని కుమ్మర మల్లన్న జాతరకు వెళితే మీరు గుడి లోపటికి రావద్దు అంటూ రజక కులానికి చెందిన భార్యా భర్తలను అగ్రకుల రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకులు విచక్షణ రహితంగా దాడి చేయడమే కాకుండా రెండు నెలల పసికందును కాళ్లతో తొక్కి చంపేశారు. ఈ మరణానికి కారణమైన అగ్రకుల రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారిని కఠినంగా శిక్షించాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ , బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి , బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మాదాసు సంజీవ్ , జిల్లా కార్యదర్శి వాయిల రాజ్ కుమార్ తో కలసి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం కు వినతి పత్రం అందజేశారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం స్పందిస్తూ తప్పకుండా న్యాయం జరిగేలా మా వంతుగా డీజీపీ కి వినతి పత్రం పంపించి నిందితులకు కఠిన శిక్ష పడేలా చేస్తామని హామీ ఇచ్చారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు



**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి:23 (మన వార్తా ప్రతినిధి)**వీర్నపల్లి మండలం, వన్ పల్లి గ్రామానికి, చెందిన గునుగుల భాగ్య దేవేందర్ రెడ్డి,కుమారుడు సుమన్ రెడ్డి, శ్వేతా రెడ్డి( దీపికా ) వివాహామహోత్సవం సందర్భంగా సోమవారం రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య, యాదవ సంఘం మండల అధ్యక్షులు మండే శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్రెడ్డి, యువ నాయకులు గుర్రాల రాజు రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మరియు ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని నూతన మధువరులను నిండు నూరేళ్లు పిల్లాపాపలతో చల్లగా ఉండాలంటూ ఆశీర్వదించారు

## జై గౌడ ఉద్యమ జాతీయ కమిటీ ఆధ్వర్యంలో ప్రచురించిన జై గౌడ నేషనల్ డైరీ 2026 ని జై గౌడ ఉద్యమ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించడమైనది



**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి:23 (మన వార్త ప్రతినిధి)**ఈ డైరీ ప్రత్యేకత ఆలిండియా మొత్తశీ రాష్ట్రాల సంబంధించిన వివిధ పేర్లతో పిలువబడే గౌడు ల యొక్క వివరాలను తెలుపనైనది కార్యక్రమంలోముష్కం దత్తాద్రి గౌడ్ రాష్ట్ర అధికార ప్రతినిధి, జిల్లా అధ్యక్షులు పందిళ్ళ లింగం గౌడ్, గంట వెంకటేష్ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి, గుర్రం సత్యనారాయణ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు, నల్ల మందు బాలగౌడ్, చింతకింది దేవా గౌడ్ సంఘం నాయకులు పాల్గొన్నారు

# మోడల్ స్కూల్ లో న్యాయ సారక్షత శిబిరం



**శంకరపట్నం:ఫిబ్రవరి23(మనవార్త ప్రతినిధి)**శంకరపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ కే.ప్రభాకర్ ఆధ్వర్యంలో న్యాయ సారక్షత (లీగల్ అవగాహన) శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాదులు హాజరై విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై.అరుణ్ కుమార్,కె.దేవయ్య,అనిల్ కుమార్,బి.శివరామకృష్ణ,జి. వెంకట కుమార్ పాల్గొని చట్టపరమైన అంశాలపై విస్తృతంగా వివరించారు.వై.అరుణ్ కుమార్ మాట్లాడుతూ,, విద్యార్థులకు ప్రాథమిక హక్కులు,బాలల రక్షణ చట్టాలు,సైబర్ నేరాల నివారణ,లోక్ అదాలత్ విధానం వంటి అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు.చట్టపరమైన జ్ఞానం వ్యక్తిత్వ వికాసానికి బలమైన పునాది అవుతుందని,హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండటం ద్వారా సమాజంలో బాధ్యతగల పౌరులుగా ఎదగవచ్చని ఆయన తెలిపారు.ప్రిన్సిపాల్ ప్రభాకర్ మాట్లాడుతూ,, నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని,వారికి హక్కులు-బాధ్యతలపై సరైన దిశలో అవగాహన కల్పించడం విద్యాసంస్థల ముఖ్య బాధ్యత అని పేర్కొన్నారు.విద్యతో పాటు న్యాయ జ్ఞానం కూడా సమానంగా అవసరమని,ఇటువంటి శిబిరాలు విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థినీ,విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఉర్దూ ఘర్ షాదీఖాన అభివృద్ధికి కృషి చేస్తా....



**కల్వకుర్తి మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్...**కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఉర్దూ ఘర్ షాదీఖానను అన్ని రకాల సౌకర్యాలు వసతులతో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్ తెలిపారు.సోమవారం ఉర్దూ ఘర్ షాదీఖానను మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్ స్థానిక ముస్లీం మైనార్టీ కౌన్సిలర్లు నాజియా మక్బూల్,షేక్ ఏజాస్, మున్సిపాలిటీ ఏఈ షబ్బీర్ అహ్మద్,లతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్ ఉర్దూ ఘర్ షాదీఖానలో చేపట్టవలసిన అభివృద్ధి పనులను మున్సిపాలిటీ ఏఈ షబ్బీర్ అహ్మద్ కు వివరించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మంజూర్అలీ, అఖిల్,ఉస్మాన్,హిమాయత్,తదితరులు పాల్గొన్నారు.

# యాదవ ఆత్మ బంధువులకు ఘన స్వాగతం పలుకుతాం



**కల్వకుర్తి. ఫిబ్రవరి 23 మన వార్తా ప్రతినిధి**అచ్చంపేట నియోజకవర్గం లోని పదిర మండల కేంద్రంలో శ్రీకృష్ణ భగవాన్ విగ్ర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి విచ్చేయుచున్న యాదవ ఆత్మ బంధువులు తలసాని శ్రీనివాస్ యాదవ్ ఎమ్మెల్యే .మాజీ మంత్రి. నవీన్ యాదవ్ ఎమ్మెల్యే జూబ్లీహిల్స్. అనిల్ యాదవ్ ఎమ్మెల్సీ. జైపాల్ యాదవ్ మాజీ ఎమ్మెల్యే. అంజయ్య యాదవ్ మాజీ ఎమ్మెల్యే తోపాటు యాదవ మహాసభ ప్రతినిధుల కు .శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారి దేవరకొండ చౌరస్తా వద్ద. ఘనంగా స్వాగతం పలకాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైకాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు శ్రీకృష్ణ భగవానుడు.భగవద్గీత మార్గదర్శమని ఆయన పేర్కొన్నారు ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి అచ్చంపేట. కల్వకుర్తి. నాగర్ కర్నూల్ నియోజకవర్గాల నుండి యాదవ బంధుమిత్రులు భారీగా తరలిరావాలని ఆయన పేర్కొన్నారు కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు ఈడ మోని లాల్ యాదవ్. కల్వకుర్తి. వంగూర్ మండలాల యాదవ మహాసభ అధ్యక్షులు రుక్కయ్య యాదవ్. ఈడమోని తిరుపతయ్య యాదవ్. యాదవ్ మహాసభ యువజన సంఘం అధ్యక్షులు వెంకటేష్ యాదవ్. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ తిరుపతయ్య యాదవ్. గౌరవ అధ్యక్షులు పుల్లయ్య యాదవ్. శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## ఇల్లులేని వారికీ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో గృహాలు మంజూరు చేయిస్తా

**-మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్...**

**కల్వకుర్తి ఫిబ్రవరి 23 మన వార్త ప్రతినిధి**కల్వకుర్తి మున్సిపాలిటీ లోని 7వ వార్డులో కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి



నారాయణ రెడ్డి సహకారంతో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు సోమవారం మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ రత్న మాల మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి అండగా నిలుస్తుందని అన్నారు. మున్సిపాలిటిలోని అన్ని వార్డులలో ఇల్లు లేని వారికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో అందరికీ ఇల్లు మంజూరు అయ్యేవిధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏ.యి. ఎస్ కవిత, వార్డ్ ఆఫీసర్ నాగేంద్ర ,మాజీ కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు, మాజీ వార్డ్ మెంబర్ సామ బంగారి,రావుల చెన్నకేశవులు పంబాల అంజన్ కుమార్ పంబాల బాలరాజ్, రావుల శ్రీనివాసులు తదితరులు ఉన్నారు

# బాలికల పాఠశాలను సందర్శించిన మున్సిపాల్ చైర్మన్..



**జమ్మికుంట,ఫిబ్రవరి 23( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట బాలికల ఉన్నత పాఠశాలను నూతనంగా ఎన్నికైన మున్సిపాలిటీ చైర్మన్ ములుగు ప్రశాంతకుమార్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు పిల్లలకు ఆరోగ్యకరమైన, పోషకవంతమైన మరియు పరిశుభ్రమైన భోజనాన్ని సక్రమంగా తయారు చేసి వడ్డించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన తెలిపారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు చైర్మన్ ములుగు ప్రశాంతకుమార్ మరియు కౌన్సిలర్ శ్రీనివాస్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు సెల్ఫోన్లకు దూరంగా ఉండి, శ్రద్ధగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. క్రమశిక్షణతో చదువుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర సుధాకర్ , ఇతర ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల విద్యాధికారి ఉపాధ్యాయులతో సమావేశం



**వాజేడు పిబ్రవరి 23 మనవార్త** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వాజేడు నాగారం నందు వాజేడు నాగారం ప్రాథమిక పాఠశాలల కాంప్లెక్స్ సమావేశం జరిగింది సమావేశంలో మండల విద్యాశాఖాధికారి తేజావత్ వెంకటేశ్వర రావు,కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు ప్రారంభించారు.ఆ సమావేశంలో ఫౌండేషనల్ లిటరసి అండ్ న్యూమరసి,ఫౌండేషన్ లిటరసీ స్టడీ అనే అంశాలపై ఉపాధ్యాయులు చర్చించారు.రెండవ,మూడవ తరగతి చదువుతున్న విద్యార్థులు ప్రాథమిక అక్షరాస్యత చదవడం, రాయడం గణిత సంఖ్యా జ్ఞానం మొదలగు విషయాలపై చర్చించారు.జిల్లా విద్యాశాఖ అకాడమిక్ క్వాలిటీ కో - ఆర్డినేటర్ -1 బి.శ్యామ్ సుందర్ రెడ్డి క్వాలిటీ కో ఆర్డినేటర్ - 4 గుళ్ల పెల్లి సాంబయ్య, ఉల్లాస్ కో-ఆర్డినేటర్ పీర్ల కృష్ణబాబులు పర్యవేక్షించి పలు సూచనలు చేశారు.ప్రాథమిక స్థాయి విద్యార్థులకు ఆంగ్ల భాషలో ఉచ్చారణ,రాత నైపుణ్యాలను పెంపొందించుటకు ఉపాధ్యాయులు ప్రాథమిక స్థాయి నుండే కృషి చేయాలని అన్నారు.వాజేడు మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వర రావు విద్యా పర్యవేక్షణ మండల ఉపాధ్యాయుల హాజరు శాతం,పని తీరు ఉత్తమ స్థాయిలో ఉందని ప్రశంసించారు.ఈ సమావేశంలో రిసోర్సు పర్సన్స్ బోదేబోయిన జయేందర్ , సయ్యద్ అలీముద్దీన్ ఖాద్రి,సీఆర్పీ వెంకటేశ్వర్లు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి 108 అంబులెన్స్ లో ప్రసవం-తల్లి బిడ్డ క్షేమం



**కల్వకుర్తి ఫిబ్రవరి 23 మన వార్తా ప్రతినిధి** నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం గుంతకోడూరు గ్రామానికి చెందిన నర్మదకు పురిటి నొప్పులు అధికమవడంతో కుటుంబ సభ్యులు 108 కు కాల్ చేయగా సమాచారం అందుకున్న కల్వకుర్తి 108 వాహన సిబ్బంది పైలెట్ శ్రీశైలం ఈ.ఎం.టి. మహేష్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని ఆసుపత్రికి తరలించే సమయంలో ఇంటి వద్దనే నార్మల్ డెలివరీ చేయగా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది.ప్రథమ చికిస్తా నంతరం తల్లి బిడ్డలను 108 అంబులెన్స్ లో నాగర్ కర్నూల్ గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించగా పరీక్షించిన వైద్యులు తల్లి బిడ్డ క్షేమంగానే ఉండడంతో పైలెట్ శ్రీశైలం.ఈ.ఎం.టి. మహేష్108సిబ్బంది నీ గర్భిణి నర్మద కుటుంబ సభ్యులు అభినందించారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ..



**వీణవంక,ఫిబ్రవరి23( మన వార్త ప్రతినిధి):**మండలం లోని కొండపాక గ్రామానికి చెందిన గీత కార్మికుడు ఇటీవలగట్టు అయిలయ్య తాటి చెట్టు పైనుండి ప్రమాదవశత్తు జారిపడి మృతుడి చెందగా వారి కుటుంబ సభ్యులను సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోడూరి పరుశరామ్ గౌడ్ పరామర్శించారు. మృతిని చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, మృతి కి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.మృతి చెందిన కుటుంబానికి పది లక్షల రూపాయలను అందించాలని డిమాండ్ చేశారు. గత రెండేళ్ల నుండి గీత కార్మికుల కు సంబంధించిన ఎక్స్ గ్రేసీయా పెండింగ్ లో ఉండడం వలన బాదితులకు ఒక్క రూపాయి కూడా అందదండం లేదన్నారు.ప్రతి గీత కార్మికుడుకి పూర్తి స్థాయిలో సేఫ్టి మోకులు ఇవ్వాలని కోరారు.వారి వెంట జిల్లా అధ్యక్షులు బుర్ర పరుశరామ్ గౌడ్, ఉపాధ్యాక్షుడు బుర్ర నర్సయ్య గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రాజల్లు గౌడ్, డివిజన్ అధ్యక్షుడు రాజారాం గౌడ్,మండల అధ్యక్షుడు తిప్పని సమ్మయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు మ్యాడ గోని మొగిలి, ఇల్లందకుంట ఉపాధ్యాక్షుడు మోతుకూరి శ్రీనివాస్,గీత కార్మికులు గట్టు స్వామి, గట్టు మధు, మ్యాడగోని శ్రీనివాస్,ఉయ్యాల రాజు, చింతల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత తీసుకువస్తా..



**–చైర్మెన్ ప్రశాంత్ కుమార్(దిలీప్)...**

**జమ్మికుంట, ఫిబ్రవరి 23( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటున్న మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో గల అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి అక్కడి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. చిన్నారులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, వంట విధానం, పరిశుభ్రత, పోషకాహార పట్టిక అమలు విధానం తదితర అంశాలను స్వయంగా పరిశీలించి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించిన చైర్మన్ వారి ఆరోగ్య స్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రానికి వస్తున్న పసిపిల్లలకు సమయానికి, నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహారం సరైన మోతాదులో, పరిశుభ్ర వాతావరణంలో వండి అందించాలని, పిల్లల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోదని హెచ్చరించారు. అంగన్వాడీ టీచర్ మరియు ఆయమ్మలతో సమావేశమై చిన్నారుల బరువు, ఎత్తు కొలతలు, ఆరోగ్య రికార్డులు సక్రమంగా నమోదు చేస్తున్నారా అనే విషయాన్ని తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అందించే పోషకాహారం కూడా నాణ్యతతో ఉండాలని, కేంద్రానికి వచ్చే ప్రతి లబ్ధిదారునికి పూర్తి స్థాయిలో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడీ భవనం పరిశుభ్రత, తాగునీటి సదుపాయం, శౌచాలయాల నిర్వహణ, వంటగది పరిస్థితి తదితర అంశాలను పరిశీలించి అవసరమైన మరమ్మతులు ఉంటే వెంటనే నివేదించాలని సూచించారు. పిల్లల భవిష్యత్తు ఆరోగ్యవంతంగా ఉండాలంటే బాల్యంలోనే సరైన పోషకాహారం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ చుంచు రమ చింతల శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, శ్రీనివాస్ తదితర ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. వారు కూడా అంగన్వాడీ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ పిల్లల సంక్షేమం కోసం నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. పిల్లల ఆరోగ్యం, పోషణ, శ్రేయస్సు పట్ల మున్సిపల్ యంత్రాంగం కట్టుబడి ఉందని, అంగన్వాడీ కేంద్రాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బాలల అభివృద్ధికి పునాది వంటివని చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగిస్తూ ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత తీసుకువస్తామని స్పష్టం చేశారు. స్థానిక ప్రజలు చైర్మన్ పర్యటనను అభినందిస్తూ చిన్నారుల సంక్షేమం పట్ల చూపుతున్న శ్రద్ధకు కృతజ్ఞతలు తెలిపారు.

## పల్లెల్లో మొదలైన జాజిరి



**వాజేడు పిబ్రవరి 23 మనవార్త** పల్లెల్లో జాజిరి పండుగ మొదలైంది. చిన్నారులు డబ్బాలు,కర్రలతో ఇంటింటికి వెళ్లి జాజిరి పాటలు పడుతూ జాజిరి ఆడుతున్నారు. ప్రతి సంవత్సరం హోళీ పండుగకు ముందు ( కాముని పున్నమి )ముందు పల్లెల్లో జాజిరి ఆడడం అనవయితీ. చిన్నారులు ఇంటింటికి,దుకణాల వద్దకు వెళ్లి జాజిరి పాటలు పడుతుండంతో బియ్యం, డబ్బులు ఇస్తున్నారు.

## ఆశా వర్కర్లు అరెస్టు..




**జమ్మికుంట, ఫిబ్రవరి 23( మన వార్త ప్రతినిధి):**ముందస్తుగా ఆశావర్కర్ల ను పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించినట్లు సిఐ రామకృష్ణ తెలిపారు. పోలీస్ సిబ్బందితో టౌన్ పెట్రోలింగ్ చేస్తూశీడగా ఆశా వర్కర్లు వారి యొక్క జీతాలను పెంచాలనే డిమాండ్ తో జమ్మికుంట లోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద హైదరాబాద్ కి వెళ్లడానికి జనాలను సమకూరుస్తూ ఉండగా జమ్మికుంట కు చెందిన తిప్పారపు జయలక్ష్మి, శనిగరపు యాదమ్మ అనే ఆశా వర్కర్ల ను శాంతిభద్రతలో భాగంగా ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు తెలిపారు.

## జోగాపూర్ కిష్టంపేట శివారుల్లోకి ప్రవేశించిన పులి..



**చందుర్తి మండలం, ఫిబ్రవరి 23, మన వార్త.** చందుర్తి మండలం జోగాపూర్, కిష్టంపేట గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు సోమవారం తెలియజేశారు. జోగాపూర్ కిష్టంపేట శివారుల్లోకి పులి ప్రవేశించిందని, ఈ ప్రాంతాల్లోనే పులి సంచరిస్తుందని ఈ రెండు గ్రామాల ప్రజలను అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఖలీలుద్దిన్ తెలిపారు. రైతులు సాయంత్రం ఐదు గంటల వరకు మాత్రమే పొలాల్లో ఉండాలని ఐదు తర్వాత ఎవరు కూడా పొలాల వద్ద ఉండరాదని అలాగే పశువులను అడవిలో కట్టివేయరాదని తమ ఇళ్లల్లోనే పశువులను కట్టివేయాలని తెలిపారు. ఉదయం 7 గంటల తర్వాత మాత్రమే రైతులు పొలాల వద్దకు వెళ్లాలని అది కూడా గుంపులు గుంపులుగా వెళ్లాలని ఆయన తెలిపారు. ప్రస్తుతం పులి అటవీ ప్రాంతంలో సంచరించడం లేదని అది మైదాన ప్రాంతాల్లోనే సంచరిస్తుందని కావున ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సందర్బంగా కిష్టంపేట సర్పంచ్ మొకానపెల్లి దేవరాజు మాట్లాడుతూ,ఉదయం పూట పాల సేకరణకు పొలాల వద్దకు వెళ్లే పాడి రైతులు పాడి పశువులను ఇళ్లల్లోనే కట్టి వేసుకోవాలన్నారు.

## మీడియా ప్రజల గొంతుకగా నిలవాలి: డాక్టర్ వ్యాసభట్ శ్రీవాణి చౌదరి

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, ఫిబ్రవరి 23, మనవార్త.** ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు తెలంగాణ హ్యూమన్ రైట్స్ జస్టిక్ ఫోరం ఫౌండర్, చైర్ పర్సన్ డాక్టర్. వ్యాసభట్ శ్రీవాణి చౌదరి ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్.వ్యాసభట్ శ్రీవాణి చౌదరి మాట్లాడుతూ, “సమాజంలో ప్రజలకు నిజమైన సమాచారం చేరవేయడంలో మీడియా పాత్ర అత్యంత కీలకం. ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువచ్చి, ప్రజల గొంతుకగా నిలబడాల్సిన బాధ్యత మీడియాపై ఉంది. ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ నూతన కమిటీ సభ్యులు సామాజిక బాధ్యతతో, ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడంలో మీడియా సహకారం చాలా అవసరం. ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి సంబంధించి మీడియా ప్రతినిధులు ఎల్లప్పుడూ నిర్మాణాత్మకంగా సహకరించాలని కోరుకుంటున్నాను. ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ చేసే మంచి కార్యక్రమాలకు నా పూర్తి మద్దతు ఎప్పుడూ ఉంటుంది” అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉప్పల్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.



## డెస్క్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి..



**కరీంనగర్,ఫిబ్రవరి23( మన వార్త ప్రతినిధి):**డెస్క్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కో కన్వీనర్, జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపూరావు డిమాండ్ చేశారు. డెస్క్ జర్నలిస్టుల ఫోరం ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ముందు సోమవారం చేపట్టిన నిరసన కార్యక్రమానికి ఆయన సంపూర్ణ మద్దతు తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయం ఎదుట పెద్ద సంఖ్యలో డెస్క్ జర్నలిస్టులు, రిపోర్టర్లు, ఫోటోగ్రాఫర్లు, మీడియా ప్రతినిధులు హాజరై తమ న్యాయమైన డిమాండ్లను గట్టిగా వినిపించారు. ఈ సందర్భంగా హాజరైన కుడుతాడి బాపూరావు మాట్లాడుతూ.. జీవో 252 వెంటనే సవరించి డెస్క్ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయాలన్నారు. పత్రికా రంగంలో డెస్క్ జర్నలిస్టుల పాత్ర అమోఘమని అన్నారు. వార్తలను సేకరించడం మాత్రమే కాదు, వాటిని సరిచూసి, విశ్లేషించి, సమగ్రంగా ప్రజలకు అందించడంలో డెస్క్ జర్నలిస్టుల కృషి అత్యంత కీలకమని వివరించారు. డెస్క్ జర్నలిస్టులు కూడా పత్రికా రంగంలో సమాన బాధ్యతలు నిర్వర్తిస్తుంటే, వారికి అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వకపోవడం వల్ల అనేక ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరు కావడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి, ఆరోగ్య బీమా, ప్రయాణ సౌకర్యాలు వంటి అంశాల్లో కూడా వారు వెనుకబడి పోతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పక్షాన డెస్క్ జర్నలిస్టులకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, వారి హక్కుల సాధన కోసం అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. జర్నలిస్టుల ఐక్యతే తమ బలం అని, న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పలువురు జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు ఐక్యంగా పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు. పత్రికా స్వేచ్ఛను కాపాడటంలో, ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత ముఖ్యమని వారు పేర్కొన్నారు. డెస్క్ జర్నలిస్టుల కృషి గుర్తింపు పొందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిరసన అనంతరం అధికారులకు వినతిపత్రం సమర్పించి, తమ డిమాండ్లను వివరించారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి డెస్క్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే(143) జిల్లా అధ్యక్షుడు చెరుకు గోపాలకృష్ణ, నాయకులు సీహెచ్. వేణుగోపాల్ రావు, డెస్క్ జర్నలిస్టుల అడ్‌హక్ కమిటీ కన్వీనర్ పోలు సంపత్, కోకన్వీనర్లు అల్లాడి శ్రీనివాస్, బాడిసె సంపత్‌కుమార్, దాముక రాజశేఖర్, దుబ్బాక శ్రీనివాస్, బొమ్మరవేని బాలకృష్ణ, గంగిళ్ళ జీవన్‌రెడ్డి, గోసికొండ ప్రవీణ్, బోయిని సంపత్, అన్ని పత్రికల డెస్క్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## 2026–27 బడ్జెట్లో యాదాద్రి జిల్లాకు నిధులు కేటాయించాలి...




**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్తా జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23** మార్చి నెలలో ప్రవేశ పెట్టబోయే 2026–27 వార్షిక బడ్జెట్లో యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించాలని సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు “ధర్నా“ కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టబోయే బడ్జెట్ లో బస్వాపురం ప్రాజెక్టు పూర్తి నిర్మాణానికి తగిన నిధులు కేటాయించాలని , డిండి ఎత్తిపోతల పరిధిలోని శివన్నగూడెం ప్రాజెక్టు పనులకు , నిర్వాసితుల నష్టపరిహారానికి నిధులు కేటాయించాలని , నారాయణ పురం మండలానికి సంపూర్ణంగా నీళ్లు ఇవ్వడం కోసం రాచకొండ ఎత్తి పోతలకు నిధులు ఇవ్వాలని , గంధమల్లకు నిధులు కేటాయించి పనులు వేగవంతం చేయాలని , మూసీ ప్రక్షాళనకు రసాయన పరిశ్రమల కాలుష్యం , వ్యర్థాలు , మురికినీరు కలువ కుండా కఠిన చర్యలు తీసుకోని సంగెం , నెమిలె కాల్వ , ధర్మారెడ్డిపల్లి , పిల్లాయిపల్లి , బునాదిగాని కాల్వల పరిధిలో ఎస్.టి.పి ల నిర్మాణానికి నిధులు కేటాయించాలని , భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ పిజీ , డిగ్రీ , ఇంజనీరింగ్ కాలేజీలు , చౌటుప్పల్ లో డిగ్రీ కళాశాలకు నిధులు కేటాయించాలని , జిల్లా ఆసుపత్రిలో ఆపరేషన్ ఎక్యుప్ మెంట్స్ , లాప్రోస్కోపి మొదలగు పరికరాలకు సమగ్ర నిధులు ఇవ్వాలని , యాదగిరిగుట్టలో మెడికల్ కాలేజ్ భవనం త్వరితగతిన పూర్తి చేయాలని , రామన్న పేట , మోత్కూర్ , ఆలేరులో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి బడ్జెట్లో కేటాయించాలని , చిట్యాల– భువనగిరి ప్రధాన రహదారి విస్తరణకు నిధులు కేటాయించాలని , ఆలేరును రెవెన్యూ డివిజన్ చేస్తూ ప్రకటించాలని , గ్రామీణ అంతర్గత రోడ్లు , దళిత వాడలు , గిరిజన తండాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని , జిల్లా కేంద్రంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు , ఫ్యాక్టరీస్ ఇన్స్ పెక్టర్ ఆఫీస్ , డి.సి.ఎల్ ఆఫీస్ , పి.ఎఫ్. ఎన్ ఫోర్స్ మెంట్ ఆఫీసులు మంజూరు చేస్తూ నిధులు కేటాయించాలి కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ కి మెమోరం అందించినారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా , మండల నాయకత్వం పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 23** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్య క్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 54 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 26 , పంచాయతీ శాఖ 7 , ఇరిగేషన్ 5 , ఎలక్ట్రిసిటీ 3 , ఎంప్లాయిమెంట్ టీమ్ 3 , వ్యవసాయ 2 , ఈ ఈ డివిజన్ 2 , మున్సిపాలిటీ 2 , గ్రామీణాభివృద్ధి శాఖ 2 , ఎస్సీ కార్పొరేషన్ , సంక్షేమ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జయమ్మ , జెడ్పీ సి.ఈ.ఓ శోభ రాణి , గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత..

**జమ్మికుంట, ఫిబ్రవరి 23( మన వార్త ప్రతినిధి):**మానేరు వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని డ్రైవర్,యజమానిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రామకృష్ణ తెలిపారు. తన సిబ్బందితో టౌన్ పెట్రోలియం చేస్తూశీడగా వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చెర్ల అనిల్, చెర్ల కొమురయ్య లు ఇద్దరు అనుమతి లేకుండా అక్రమంగా మానేరు నుండి ఇసుక తరలిస్తుండగా జమ్మికుంట లోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద పట్టుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

## రజక కుటుంబం పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి..



**జమ్మికుంట,ఫిబ్రవరి 23( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట పట్టణంలోని చౌరస్తా నుండి బస్టాండువరకు కొవ్వొత్తుల ర్యాలీ బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సోదరులకు అందరూ కలిసి నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో బీసీ బిడ్డ (రజక ) కులస్తులపై జరిగిన దాడినీ నిరసిస్తూ బీసీ కులస్తులను చాలా చిన్న చూపు చూస్తూ ఇలాంటి దాడులను చేస్తున్న అగ్రకులాలపై ఉక్కు పాదం మోపి వారి దుశ్చర్యలను ఖండిస్తూ ఇలాంటి అమానుష ఘటనలు మళ్లీ ఎప్పుడు జరగకుండా చూడాలని బీసీ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దబ్బెట రవీందర్ , టంగుటూరి రాజ్ కుమార్ ప్రధాన కార్యదర్శ,డాక్టర్ తిరుపతయ్య అంబేద్కర్ సంఘాల రాష్ట్ర కార్యదర్శి మాదాసు మొగిలి, ఆకుల రాజేందర్,రజక సంఘం అధ్యక్షులు వరంగటీ సదానందం ఆధ్వర్యంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వారందరి మద్దతు కోరుతూ గాంధీ చౌరస్తా లో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిరసన ర్యాలీలో బీసీ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దబ్బెట రవీందర్ , టంగుటూరి రాజ్ కుమార్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య అంబేద్కర్ సంఘాల రాష్ట్ర కార్యదర్శి మాదాసు మొగిలి, ఆకుల రాజేందర్ వరంగటీ సదానందం,కిరణ్ కుమార్, దర్మల శంకర్ ,బీసీ ఎస్సీ ఎస్టి జేసియా పిసిఎస్సి ఎస్టి హుజురాబాద్ నియోజకవర్గ జేఏసీ కన్వీనర్ చందు సందీప్,వాసాల రామస్వామి,రామంచ భరత్ విజగిరి రాజు,సజ్జు ,బుడిగే శ్రీకాంత్ ,ఆవుల తిరుపతి, మారేపల్లి బిక్షపతి, బోయిని సమ్మయ్య మల్లికార్జున్, దాసరి రామ్మూర్తి, ,మారేపల్లి బిక్షపతి, బూరుగుపల్లి నాగరాజు, ధర్మల రామ్మూర్తి, ఆగిత అశోక, వరంగంటి శ్రీనివాస్, ఒజ్జ శ్రీనివాస్, బూరుగుపల్లి రాము, సంపత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మొలంగూర్ లో కొవ్వత్తుల ర్యాలీ



**శంకరవట్నం:ఫిబ్రవరి 23(మనవార్త ప్రతినిధి)**నాగర్ కర్నూల్ జిల్లాలోని కమ్మెర మల్లన్న జాతరలో రజక కులానికి చెందిన చిల్కేశ్వరం గణేష్ కుటుంబ సభ్యులు గుడికి వెళ్లగా కులం వివక్షతతో ఆ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి మరికొంత మంది సభ్యులతో కలిసి వారిపై దాడి చేసిన ఘటనలో రెండు నెలల చిన్నారి మృతి చెందడం పట్ల నిరసిస్తూ సోమవారం సాయంత్రం మొలంగూర్ గ్రామంలో కొవ్వతుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ ఆజాది ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ,, ఈ రాష్ట్రంలో బీసీలకు రక్షణ లేకుండా పోతుందని అడుగడుగున అగ్రవర్ణాల ఆధిపత్యంలో బీసీలను అణగదొక్కుతున్నారని బీసీ మహిళలపై అఘాయిత్యాలు,బీసీలపై దాడులు చేస్తున్నారని స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు గడిచిన బీసీలకు స్వేచ్ఛా,హక్కులు దక్కడం లేదని అన్నారు. బీసీ అట్రాసిటీ చట్టం తేవాలని డిమాండ్ చేశారు. విద్య, ఉద్యోగ,వ్యాపార,రాజకీయ రంగాలలో బీసీలను అణగదొక్కుతున్నారని అక్కడితో ఆగకుండా ఆత్మగౌరవాన్ని దెబ్బతిస్తున్నారని ఇకపై బీసీలు సహించారని తిరగబడి ఈ కుల అహంకారులకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పూదరి రాజు,ఉప సర్పంచ్ దండు రాజేష్, నాయకులు,నేరెళ్ల సంతోష్,గాజుల మహేష్,వార్డు సభ్యులు దాసారపు రాజేందర్,ప్రభాకర్,వినోద్,శ్రీకాంత్, అరుణ్,ఆదిల్,శంకర్,రాజేష్,సురేష్,ఇతర నాయకులు,గ్రామ యువకులు పాల్గొన్నారు.

## శాంతించిన బంగారం ధరలు, కొనుగోలుకు ఇదే మంచి ఛాన్స్!




**హైదరాబాద్** పసిడి ప్రియులకు ఈరోజు స్వల్ప ఊరట లభించింది. వరుసగా మూడు రోజుల పాటు పెరుగుతూ వచ్చిన బంగారం ధరలు ఈరోజు నిలకడగా కొనసాగుతున్నాయి. వెండి ధరలు కూడా మార్పుల్లేకుండా స్థిరంగా ఉండటంతో కొనుగోలుదారులకు ఇది అనుకూల సమయంగా భావిస్తున్నారు. దేశంలో పెళ్లిళ్ల కాలం ప్రారంభం కావడంతో బంగారానికి డిమాండ్ మరింత పెరిగింది. గత కొన్ని రోజులుగా ధరలు వేగంగా పెరగడం వల్ల కొనుగోలుదారుల్లో ఆందోళన నెలకొంది. అయితే ఈరోజు ధరల పెరుగుదలకు విరామం లభించడం ఉపశమనం కలిగించింది. అంతర్జాతీయ స్థాయిలో పసిడి ధరలు పెరుగుతున్నప్పటికీ దేశీయంగా ఈరోజు స్థిరత్వం కనిపించడం గమనార్హం. రాబోయే రోజుల్లో పరిస్థితులు మారితే ధరలు మళ్లీ పెరిగే అవకాశం ఉందని బంగారం వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. అందువల్ల మరింత పెరుగుదల ప్రారంభమయ్యే ముందు కొనుగోలు చేయడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా శుభకార్యాల కోసం బంగారం కొనుగోలు చేయాలనుకునే వారికి ఇది అనుకూల సమయంగా భావిస్తున్నారు. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో ఈరోజు 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 1,59,280గా ఉంది. 22 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 1,46,000గా కొనసాగుతోంది. గత మూడు రోజుల్లో తులం ధర రూ. 4,600కు పైగా పెరిగిన విషయం తెలిసిందే. ఇదే ధోరణి మళ్లీ కొనసాగితే ధరలు మరింత ఎగబాకే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. బంగారంతో పాటు వెండి ధరలు కూడా ఈరోజు స్థిరంగా ఉన్నాయి. కిలో వెండి ధర రూ. 2,90,000గా నమోదైంది. అంతర్జాతీయ ప్రభావాలు కొనసాగితే వెండి ధరల్లో కూడా త్వరలో మార్పులు చోటుచేసుకునే అవకాశముందని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. దీంతో కొనుగోలుదారులు పరిస్థితులను గమనిస్తూ నిర్ణయం తీసుకోవాలని సూచిస్తున్నారు.

## భారీగా పతనమైన ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ షేర్లు




**ముంబయి** స్టాక్ మార్కెట్‌లో సోమవారం ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ షేర్లు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి. బ్యాంకుకు చెందిన ఒక శాఖలో భారీ ఆర్థిక అక్రమాలు జరిగాయనే వార్తలు వెలువడటంతో పెట్టుబడిదారులు ఆందోళన చెందారు. దీంతో ట్రేడింగ్ ప్రారంభం నుంచే అమ్మకాల ఒత్తిడి పెరిగి, షేరు ధర గణనీయంగా పడిపోయింది. ప్రాథమిక సమాచారం ప్రకారం చండీగఢ్‌లోని బ్యాంకు శాఖలో సుమారు రూ. 590 కోట్ల మేర నిధుల మళ్లింపు జరిగినట్లుగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ ఖాతాల నిర్వహణలో అవకతవకలు చోటుచేసుకున్నాయని వార్తలు వెలువడటం పరిస్థితిని మరింత ఉద్రిక్తంగా మార్చింది. ఈ పరిణామం వెలుగులోకి రావడంతో పెట్టుబడిదారులు షేర్ల విక్రయానికి మొగ్గుచూపారు. ఉదయం పదకొండు గంటల సమయానికి ఈ బ్యాంకు షేర్లు సుమారు 15.28 శాతం నష్టంతో రూ. 70.75 వద్ద ట్రేడవుతున్నాయి. ఒకే రోజు ఇంత భారీ పతనం నమోదవడం మార్కెట్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. పరిస్థితిపై బ్యాంకు యాజమాన్యం నుంచి అధికారిక ప్రకటన కోసం పెట్టుబడిదారులు ఎదురుచూస్తున్నారు. మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, స్పష్టమైన వివరణ వెలువడే వరకు షేర్లలో ఊగిసలాట కొనసాగే అవకాశముంది. పెట్టుబడిదారులు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచిస్తున్నారు.

# కార్డు లేకపోయినా నగదు నగదు విత్‌డ్రా ఆధార్ ఉంటే చాలు!







**హైదరాబాద్** డిజిటల్ విప్లవంతో బ్యాంకులకు, నగదు యంత్రాలకు వెళ్లే అవసరం క్రమంగా తగ్గుతోంది. అయినప్పటికీ అత్యవసరంగా నగదు అవసరమైన సమయంలో డెబిట్ కార్డు లేకపోయినా ఇప్పుడు ఆందోళన అవసరం లేదు. కేవలం ఆధార్ గుర్తింపు సంఖ్య లేదా త్వరిత స్పందన సంకేత చిహ్నం సాయంతోనే నగదు పొందే సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. సాంకేతిక అభివృద్ధితో ఏకీకృత చెల్లింపు వ్యవస్థ వినియోగం పెరిగి, నగదు యంత్రాల వద్ద రద్దీ తగ్గింది. అయితే కార్డు మర్చిపోయిన సందర్భాల్లో లేదా కార్డు లేని ఖాతాదారులు కూడా ఇప్పుడు ఆధార్ ఆధారిత చెల్లింపు విధానం ద్వారా సులభంగా నగదు పొందవచ్చు. ఆధార్ ఆధారిత చెల్లింపు విధానం ద్వారా నగదు పొందేందుకు ముందుగా సమీపంలోని సూక్ష్మ నగదు యంత్రం లేదా బ్యాంకు ప్రతినిధి కేంద్రానికి వెళ్లాలి. అక్కడ నగదు ఉపసంహరణ ఎంపికను ఎంచుకుని, ఆధార్ సంఖ్యతో పాటు సంబంధిత బ్యాంకు పేరును నమోదు చేయాలి. అనంతరం వేలిముద్ర ద్వారా గుర్తింపు ధృవీకరణ జరగడంతో లావాదేవీ పూర్తవుతుంది. ప్రక్రియ విజయవంతమైతే వెంటనే నగదు అందుతుంది. ఇక ఆధార్ మాత్రమే కాకుండా, ప్రస్తుతం అనేక నగదు యంత్రాల్లో ఏకీకృత చెల్లింపు వ్యవస్థ ఆధారిత నగదు సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. యంత్రం తెరపై కనిపించే త్వరిత స్పందన సంకేత చిహ్నాన్ని మొబైల్‌లోని డిజిటల్ చెల్లింపు అనువర్తనంతో స్కాన్ చేసి, ధృవీకరణ పూర్తి చేస్తే కార్డు అవసరం లేకుండానే నగదు పొందవచ్చు. ఈ విధానాలు గ్రామీణ ప్రాంతాల్లో ముఖ్యంగా ఉపయోగకరంగా మారాయి. బ్యాంకు శాఖలు దూరంగా ఉన్న చోట్ల కూడా ఆధార్ ఆధారిత సేవలతో ప్రజలు సులభంగా నగదు పొందగలుగుతున్నారు. డిజిటల్ మార్పులతో నగదు లావాదేవీలు మరింత సులభతరం అవుతున్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# బెంగళూరుకు బిగ్ షాక్ మంగళూరుకు వెళ్లిపోతున్న ఐటీ కంపెనీలు



**మంగళూరు** పన్నెండేళ్లుగా సింగపూర్‌లో పనిచేస్తున్న ఇంజనీర్ ఆదిత్య జీవితంలో కీలక మలుపు చోటుచేసుకుంది. అమెరికాకు చెందిన ప్రముఖ ధ్వని పరిష్కారాల సంస్థ అతనికి కొత్త ఉత్పత్తి శ్రేణిని ఆరంభం నుంచి నిర్మించే బాధ్యత అప్పగించింది. అంతేకాకుండా అమెరికా వెలుపల సంస్థ స్థాపించే తొలి యూనిట్‌కు సరైన స్థలాన్ని ఎంపిక చేయాలని సూచించింది. మొదటగా సూచించిన నగరం బెంగళూరు. అయితే అక్కడి రద్దీ రహదారులు, పెరుగుతున్న జీవన వ్యయం, అధిక ఉద్యోగ మార్పిడి వంటి అంశాలు దీర్ఘకాలిక పరిశోధనాభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కలిగిస్తాయని ఆదిత్య భావించాడు. దీంతో ఆయన ప్రత్యామ్నాయంగా కర్ణాటక తీరంలోని మంగళూరును ప్రతిపాదించాడు. సంప్రదాయంగా శుద్ధి కర్మాగారాలు, నౌకాశ్రయం, మత్స్యకార రంగం, వ్యవసాయం చుట్టూ తిరిగిన ఈ ప్రాంతం ఇప్పుడు సమాచార సాంకేతిక రంగానికి కొత్త కేంద్రంగా అవతరిస్తోంది. తక్కువ రద్దీ, పరిశుభ్రమైన వాతావరణం, సమతుల్య జీవనశైలి వంటి అంశాలు నిపుణులను ఆకర్షిస్తున్నాయి. 2024 నవంబర్‌లో సామాజిక వృత్తిపర వేదిక ద్వారా నియామక ప్రక్రియ ప్రారంభమై, ఇతర నగరాల్లో పనిచేస్తున్న మంగళూరు□ఉడిపి ప్రాంత నిపుణులను ప్రత్యేకంగా ఆహ్వానించారు. కుటుంబానికి దగ్గరగా ఉండే అవకాశం, కొత్త ఉత్పత్తి రూపకల్పనలో భాగస్వామ్యం, ఆకర్షణీయ వేతనాలు వంటి అంశాలు వారిని ఆకట్టుకున్నాయి. 2025 జనవరి నాటికి సంస్థ భారత యూనిట్‌లో రెండో ఉద్యోగిని నియమించగా, అదే సంవత్సరం చివరికి బృందం యాభై మందికి చేరింది. ప్రస్తుతం మంగళూరులోని కొట్టారా చౌక్‌లో ఆధునిక కార్యాలయం నుంచి అమెరికా మార్కెట్ కోసం కీలక సాఫ్ట్‌వేర్ అభివృద్ధి జరుగుతోంది. ఈ సంస్థ మాత్రమే కాకుండా, ఇటీవలి సంవత్సరాల్లో దక్షిణ కన్నడ, ఉడిపి జిల్లాల్లో వందలాది సమాచార సాంకేతిక సంస్థలు కార్యకలాపాలు ప్రారంభించాయి. గత రెండేళ్లలో ఈ ప్రాంత సమాచార సాంకేతిక ఆదాయం సుమారు రూ. 3,200 కోట్ల నుంచి రూ. 5,000 కోట్లకు పెరిగింది. అందులో సుమారు రూ. 3,000 కోట్లు నిపుణుల వేతనాల రూపంలో స్థానిక ఆర్థిక వ్యవస్థలోకి ప్రవేశిస్తున్నాయి. 2034 నాటికి ఈ ప్రాంత ఐటి ఆదాయాన్ని రూ. 45,000 కోట్లకు చేర్చడం, ఉద్యోగాల సంఖ్యను 50 వేల నుంచి 2 లక్షలకు పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నారు. గత మూడేళ్లలోనే సుమారు 100 మిలియన్ డాలర్ల విలువైన అంతర్జాతీయ కొనుగోళ్లు జరగడం ఇక్కడి సాంకేతిక నాణ్యతకు నిదర్శనంగా నిలుస్తోంది. ఇలా బెంగళూరుకు ప్రత్యామ్నాయంగా మంగళూరు ఎదుగుతుండటం దేశ సమాచార సాంకేతిక రంగంలో కొత్త దిశను సూచిస్తోంది.

# ‘జన నాయగన్’ విడుదల ఎప్పుడు?



**చెన్నై** కోలీవుడ్ ప్రముఖ హీరో విజయ్ చివరి చిత్రంగా భావిస్తున్న ‘జన నాయగన్’ విడుదలపై అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది. సంక్రాంతి సందర్భంగా జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ చిత్రం సెన్సార్ వివాదాల కారణంగా వాయిదా పడిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి విడుదల తేదీపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. విదేశాల్లో భారతీయ చిత్రాలను విడుదల చేసే యార్క్ సినిమాస్ సంస్థ ప్రకటనతో ఏప్రిల్ 30లోపు ఈ సినిమా విడుదల కాదని స్పష్టత వచ్చింది. దీంతో కొత్త తేదీపై చిత్రబృందం ఆలోచనలో పడినట్లు సమాచారం.ప్రస్తుతం వినిపిస్తున్న వార్తల ప్రకారం, విజయ్ 52వ పుట్టినరోజు సందర్భంగా జూన్ 22ను దృష్టిలో ఉంచుకుని జూన్ 18న సినిమాను విడుదల చేయాలని మేకర్లు భావిస్తున్నారట. ఆ రోజు గురువారం కావడంతో పాటు దీర్ఘ వారాంతం కలిసివచ్చే అవకాశం ఉండటంతో ఆ తేదీ అనుకూలమని విశ్లేషిస్తున్నారు. అయితే దీనిపై అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.సినిమా సెన్సార్ ప్రక్రియలో చోటుచేసుకున్న పరిణామాలు విడుదల ఆలస్యానికి ప్రధాన కారణమయ్యాయి. మొదట చిత్రానికి యూ/ఏ ధ్రువీకరణ ఇచ్చిన సెన్సార్ మండలి, తరువాత సవరణ సంఘానికి పంపాలని సూచించింది. దీనిపై చిత్రబృందం న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఒకే న్యాయమూర్తి పీఠంలో తాత్కాలిక ఉపశమనం లభించినప్పటికీ, విభాగీయ పీఠంలో అనుకూల తీర్పు రాలేదు. అనంతరం అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించినా, అదే విభాగీయ పీఠంలో సమస్యను పరిష్కరించుకోవాలని సూచించడంతో మేకర్లు కేసును వెనక్కి తీసుకుని సవరణ సంఘానికి చిత్రాన్ని పంపాలని నిర్ణయించారు. ప్రస్తుతం ధ్రువీకరణ ప్రక్రియ పూర్తయ్యాకే విడుదల తేదీపై స్పష్టత వచ్చే అవకాశముంది. ఈ చిత్రానికి హెచ్ వినోద్ దర్శకత్వం వహించారు. విజయ్ సరసన పూజా హెగ్డే కథానాయికగా నటించగా, యువ నటి మమిత బైజు విజయ్ కుమార్తె పాత్రలో కనిపించనున్నారు. కీలక పాత్రల్లో బాబీ డియోల్, నరైన్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, ప్రియమణి, ప్రకాశ్ రాజ్ నటిస్తున్నారు. చిత్రం విడుదలపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. పుట్టినరోజు కానుకగా ‘జన నాయగన్’ వస్తుందా లేదా అన్నది త్వరలో తేలనుంది.

# టీమిండియా తడబాటు కోహ్లీ విలువ తెలుస్తోందా?



**ముంబై** టీ20 ప్రపంచ కప్ 2026లో అజేయంగా దూసుకెళ్తుందని భావించిన భారత జట్టు సూపర్ దశలో తడబడింది. దక్షిణాఫ్రికా క్రికెట్ జట్టు నిర్దేశించిన 188 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత జట్టు 111 పరుగులకే కుప్పకూలింది. బలమైన ప్రత్యర్థి ఎదుట బ్యాటింగ్ విభాగం పూర్తిగా విఫలమవడంతో జట్టు పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది. ఈ ఓటమితో జట్టు లోపాలు బహిర్గతమయ్యాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.గ్రూప్ దశలో అమెరికా క్రికెట్ జట్టుపై కష్టపడి గెలిచిన భారత్, పాకిస్థాన్ క్రికెట్ జట్టుపై ఒత్తిడిని జయించి విజయాన్ని అందుకుంది. నెదర్లాండ్స్ క్రికెట్ జట్టుతో మ్యాచ్‌లోనూ ఇబ్బందులు ఎదురైనా చివరకు అజేయంగా నిలిచి అగ్రస్థానంలో నిలిచింది. దీంతో టైటిల్ రక్షణలో జట్టు బలంగా ఉందనే నమ్మకం అభిమానుల్లో పెరిగింది. అయితే సూపర్ దశలో ఎదురైన గట్టి సవాల్ ముందు ఆ నమ్మకం చలించిపోయింది. ఈ నేపథ్యంలో జట్టు ప్రధాన బ్యాటర్ విరాట్ కోహ్లీ ప్రాధాన్యం మరోసారి చర్చనీయాంశమైంది. కీలక మ్యాచ్‌లలో స్థిరంగా ఆడి జట్టును గెలిపించే సామర్థ్యం ఆయనకుందని గతంలో ఎన్నోసార్లు నిరూపితమైంది. మధ్యవరుసలో అనుభవం లేకపోవడం, ఒత్తిడిని తట్టుకునే ధైర్యం లోపించడం ఈ ఓటమిలో స్పష్టమైందని మాజీ క్రీడాకారులు విశ్లేషిస్తున్నారు. కోహ్లీ లాంటి అనుభవజ్ఞుడి పాత్ర పెద్ద టోర్నీల్లో ఎంత కీలకమో ఈ మ్యాచ్ మళ్లీ గుర్తు చేసిందని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. ముందున్న మ్యాచ్‌లలో జట్టు సమన్వయాన్ని మెరుగుపరుచుకుని పుంజుకోవాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. లేదంటే టైటిల్ ఆశలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు.

# ‘బ్లడీ రోమియో’లో నేచురల్ స్టార్ సరసన బాలీవుడ్ బ్యూటీ?





**హైదరాబాద్** నేచురల్ స్టార్ నాని వరుస ప్రాజెక్ట్‌లతో బిజీగా మారారు. ప్రస్తుతం ఆయన శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ‘ది ప్యారడైజ్’ చిత్రంలో నటిస్తున్నారు. ఇదే కాంబినేషన్‌లో వచ్చిన ‘దసరా’ భారీ విజయాన్ని అందుకోవడంతో ఈ కొత్త చిత్రంపై అంచనాలు గణనీయంగా పెరిగాయి. ఈసారి నాని పూర్తిగా భిన్నమైన గెటప్‌లో, ఊరమాస్ పాత్రలో కనిపించనున్నట్లు సినీ వర్గాల్లో చర్చ సాగుతోంది. రగ్డ్ రూపం, తీవ్రమైన శరీర భాషతో ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. ఇదిలా ఉండగా, సుజీత్ దర్శకత్వంలో నాని మరో స్టైలిష్ యాక్షన్ కథాచిత్రానికి శ్రీకారం చుట్టినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ చిత్రానికి ‘బ్లడీ రోమియో’ అనే పేరు ఖరారైనట్లు ప్రచారం జరుగుతోంది. నిహారిక ఎంటర్టైన్‌మెంట్ పతాకంపై రూపొందనున్న ఈ చిత్రం సుజీత్ సినీ ప్రపంచంలో భాగమని చెబుతున్నారు. ఈ కాంబినేషన్ ప్రకటించగానే అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది. ఈ చిత్రంలో కథానాయికగా బాలీవుడ్ నటి త్రిప్తి డిమ్రీ పేరును పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆమె సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న ‘స్పిరిట్’ చిత్రంలో భాగమైంది. ఒకవేళ ‘బ్లడీ రోమియో’లో కూడా ఆమె ఎంపికైతే, అది ఆమెకు రెండో తెలుగు చిత్రం కానుంది. ‘యానిమల్’ చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన త్రిప్తి, నాని సరసన నటిస్తే ఆ ప్రాజెక్ట్‌కు మరింత ఆకర్షణ పెరుగుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఒకవైపు గట్టి మాస్ యాక్షన్ కథ, మరోవైపు స్టైలిష్ యాక్షన్ కథాచిత్రం ఇలా విభిన్న కథలతో నాని తన నటనా పరిధిని విస్తరించుకుంటున్నారు. కథకు ప్రాధాన్యం ఇచ్చే నటుడిగా పేరు తెచ్చుకున్న నాని, ఈ రెండు చిత్రాలతో మరోసారి తన సామర్థ్యాన్ని చాటుకునేందుకు సిద్ధమవుతున్నారు. అధికారిక ప్రకటనలు వెలువడే వరకు ఈ చిత్రాలపై ఊహాగానాలు కొనసాగుతూనే ఉన్నాయి.

# సౌతాఫ్రికాపై ఓటమి ఈ మ్యాచ్ నిజంగా సిగ్గు చేటు కపిల్ దేవ్ ఆగ్రహం




**అహ్మదాబాద్** టీ20 ప్రపంచ కప్ 2026 సూపర్ దశలో భాగంగా ఆదివారం జరిగిన పోరులో దక్షిణాఫ్రికా క్రికెట్ జట్టు చేత భారత జట్టు 76 పరుగుల తేడాతో ఘోర పరాజయం పాలైంది. నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో 188 పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన భారత్ 111 పరుగులకే ఆలౌటైంది. స్వదేశంలో ఇంత భారీ తేడాతో ఓడిపోవడంపై మాజీ క్రీడాకారులు, అభిమానులు తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ఈ ఓటమిపై భారత క్రికెట్ దిగ్గజం కపిల్ దేవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. “స్వదేశంలో ఇంత భారీ తేడాతో ఓడిపోవడం నిజంగా అవమానకరం. గెలుపు–ఓటములు ఆటలో భాగమే అయినా, పోరాటం లేకుండా మ్యాచ్ పూర్తిగా ఏకపక్షంగా మారడం అంగీకరించలేం. కీలక దశలో బ్యాటర్లు ఇలా చేతులెత్తేయడం సరైంది కాదు. సూపర్ దశలాంటి ముఖ్య పోరులో ఉపనాయకుడిని పక్కన పెట్టడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అక్షర్ పటేల్‌ను తప్పించడం సమర్థించలేము. ఈ నిర్ణయాలు ఎవరు, ఎలా తీసుకుంటున్నారో అర్థం కావడం లేదు. ఈ మ్యాచ్ మనకు నిజంగా సిగ్గు చేటు. ఇలాంటి ప్రయోగాలు ఇకనైనా ఆపాలి” అని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరాజయంతో భారత్ నెట్ పరుగుల సగటు మైనస్ 3.800కు పడిపోయి పట్టికలో చివరి స్థానానికి చేరింది. దీంతో అర్ధాంతర దశకు చేరే అవకాశాలు సంక్లిష్టంగా మారాయి. ఇక ముందు వెస్టిండీస్ క్రికెట్ జట్టు మరియు జింబాబ్వే క్రికెట్ జట్టుతో జరిగే మ్యాచ్‌ల్లో భారత్ భారీ తేడాతో గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది. లేకపోతే సూపర్ దశ నుంచే టోర్నీకి వీడ్కోలు పలకాల్సి వస్తుందని క్రీడా విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com